

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ధి తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 295 శుక్రవారం, నవంబర్ 13 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

పట్టుబడిన దొంగలకు పాలకులే కాపలా – శిక్ష లేని రాజ్యంలో అవినీతి పండుగ

వల వేసింది అవినీతి నిరోధక శాఖ - వదిలేసింది ప్రభుత్వం

(జోర్దార్, తెలంగాణ బ్యూరో)
తెలంగాణలో అవినీతిని అరికట్టాల్సిన వ్యవస్థే ఇప్పుడు అవినీతి పరులకు అండగా మారిందా అనే అనుమానం బలపడుతోంది. అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కిన అధికారులు సైతం నిశ్చింతగా తిరుగుతున్నారు. వ్యాజ్యం నమోదైంది, ఆధారాలు ఉన్నాయి, అయినా శిక్ష లేదు. దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ప్రజలు నిలదీస్తున్నారు.

లంచం తీసుకున్నా లాభమే – పట్టుబడ్డా చట్టం ఏమీ చేయదనే ధైర్యం


ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం తీసుకుంటూ పట్టుబడినప్పటికీ చివరకు కఠిన శిక్షలు పడకపోవడంతో అవినీతిపరుల్లో భయం పూర్తిగా పోయింది. అవినీతి నిరోధక శాఖ అధికారులు శ్రమించి ఆధారాలు సేకరించినా, ప్రభుత్వ స్థాయిలో సకాలంలో నిర్ణయాలు రాకపోవడంతో ఆ కృషి వృథా అవుతోంది.

వల వేసింది అవినీతి నిరోధక శాఖ – వదిలేసింది ప్రభుత్వం

వ్యాజ్యం నమోదు చేయడంతోనే తమ బాధ్యత తీరిపోయినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు, అభియోగాల నమోదు వంటి ప్రక్రియల్లో జాప్యం జరుగుతోంది. సుపరిపాలన వేదిక వెల్లడించిన వివరాల ప్రకారం, ఆదాయ శాఖలో మూడు వందల ఇరవై మూడు వ్యాజ్యాలకు గాను కేవలం ఐదు మాత్రమే పరిష్కారమయ్యాయి. మరో మూడు వందల పదునెనిమిది వ్యాజ్యాలు నిలిచిపోయాయి. మూడు వందల మంది అవినీతి ఉద్యోగులకు ప్రభుత్వమే అండ సుమారు మూడు వందల మంది అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకు ప్రభుత్వం పరోక్షంగా రక్షణ కల్పిస్తోందన్న విమర్శలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. అవినీతిని అరికట్టాల్సిన పాలకులే వ్యాజ్యాల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ పలువురు అంతర్జాల వాడకందారులు ప్రశ్నిస్తున్నారు.

అవినీతిని పట్టుకోవడం వరకే – శిక్షించడం ఎవరి పని?


విచారణలు, న్యాయ ప్రక్రియల్లో జాప్యంతో అవినీతిపరులు తప్పించుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల వ్యాజ్యాలు వదిలి



వేయబడి అవినీతిపరులకు మేలు జరుగుతోంది. అవినీతిని అరికట్టాల్సిన వ్యవస్థకే పాలకుల నిర్లక్ష్యం శాపంగా మారిందన్న విమర్శలు వస్తున్నాయి.అవినీతి నిరోధక శాఖను మరింత బలోపేతం చేయడంతో పాటు, నిలిచిపోయిన వ్యాజ్యాలను కాలపరిమితిలో పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అవినీతికి పాల్పడినట్లు న్యాయస్థానంలో నిరూపితమైన వారికి తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని, వ్యాజ్యాల ఉపసంహరణ లేదా విచారణ నిలిపివేతకు దారితీసే నిర్ణయాలపై పారదర్శకత ఉండాలని ప్రజాస్వామిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

సజ్జనార్‌కు షాక్.. ప్రాధాన్యత లేని శాఖకు బదిలీ!

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా మహేష్ భగవత్..
  ఫైర్ అండ్ డిజాస్టర్ బాధ్యతల్లోకి సజ్జనార్
- ఆర్టీసీ ఎండీగా అనిల్ కుమార్..
  నాగిరెడ్డికి పారసరఫరాల శాఖ బాధ్యతలు
- 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ.. పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చ



హైదరాబాద్, జోర్దార్ ప్రత్యేక ప్రతినిధి:
తెలంగాణ పోలీస్ శాఖలో ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రక్షాళన అధికార వర్గాల్లో కలకలం రేపుతోంది. ఒకేసారి 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పోలీస్ శాఖలోనే కాకుండా రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్న వీసీ సజ్జనార్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి ఫైర్ అండ్ డిజాస్టర్ విభాగానికి బదిలీ చేయడం హాట్‌టాపిక్‌గా మారింది.

సజ్జనార్‌కు ప్రాధాన్యత తగ్గిందా?

ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందిన వీసీ సజ్జనార్‌కు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించడం అనూహ్య పరిణామంగా భావిస్తున్నారు. ఆయన స్థానంలో మహేష్ మురళీధర్ భగవత్‌ను నియమించారు. సజ్జనార్‌కు ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగాలతో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ బాధ్యతలు అప్పగించారు. కీలకమైన నగర పోలీస్ కమిషనర్ పదవి నుంచి మరో విభాగానికి బదిలీ కావడంతో ఆయన ప్రాధాన్యత తగ్గించారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.డీజీపీతో సజ్జనార్‌కు సఖ్యత లేదని, అధికార పరిధికి సంబంధించిన అంశాల్లో విభేదాలు తలెత్తాయనే ప్రచారం పోలీస్ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారంపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ప్రభుత్వ నిర్ణయం వెనుక అసలు కారణాలేమిటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఆర్టీసీ మార్పులపైనా చర్చ

టీజీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా డాక్టర్ అనిల్ కుమార్‌ను నియమించగా, ఇప్పటివరకు ఆ బాధ్యతల్లో ఉన్న వై. నాగిరెడ్డిని పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల నేపథ్యంలో ఈ మార్పుపై కూడా పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఫలితాల ప్రభావంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారా? లేక పరిపాలనా అవసరాల మేరకు బదిలీ చేశారా? అన్న చర్చ సాగుతోంది.

కీలక విభాగాల్లో కొత్త అధికారులు


అవినీతి నిరోధక శాఖ డీజీపీగా చారు సిన్హా, మహిళా భద్రత విభాగం డీజీపీగా సౌమ్య మిశ్రా, జైళ్ల శాఖ డీజీపీగా స్వాతి లక్రా నియమితులయ్యారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాలకు విక్రమ్ సింగ్ మాన్, శాంతిభద్రతల అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్‌కు బాధ్యతలు అప్పగించారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత విభాగంలోనూ మార్పులు చేశారు.

అధికారుల్లో అసంతృప్తి.. రాజకీయ ప్రాధాన్యతలపై చర్చ!

గత ప్రభుత్వ హయాంలో కీలక పదవులు నిర్వహించిన పలువురు అధికారులకు ఇప్పుడు ప్రాధాన్యత తక్కువగా భావిస్తున్న విభాగాల్లో బాధ్యతలు దక్కడం చర్చకు దారితీస్తోంది. మరోవైపు సీనియర్ అధికారుల బదిలీల వెనుక పరిపాలనా అవసరాలున్నాయా? రాజకీయ సమీకరణాలు పనిచేశాయా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మొత్తంగా ఈ బదిలీలు పోలీస్ శాఖలో కొత్త సమీకరణాలకు తెరలేపగా, రాబోయే రోజుల్లో అధికారుల పనితీరు, ప్రభుత్వ నిర్ణయాల ప్రభావం ఎలా ఉండబోతుందో చూడాలి.

పెద్దపల్లిలో ప్రభుత్వ భూమికి రక్షణ కరువు.. పట్టపగలే చదును!

- ప్రభుత్వ హద్దురాళ్లు తొలగించి మూడు గుంటల భూమిలో పనులు..
- అడ్డుకున్న స్థానికులకు పొంతనలేని సమాధానాలు



పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి:
పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పెద్దపల్లి పట్టణంలోని బండారికుంట ప్రాంతంలో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు పట్టపగలే చదును చేయడం కలకలం రేపింది. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాల్సిన అధికారుల పర్యవేక్షణ ఎక్కడుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.బండారికుంటలోని సర్వే నంబర్ 5లో అబ్కారీ శాఖ కార్యాలయ సమీపంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మూడు గుంటల భూమిని గురువారం గుర్తుతెలియని వ్యక్తులు చదును చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రభుత్వ భూమిని సూచించే హద్దురాళ్లను తొలగించినట్లు స్థానికులు చెబుతున్నారు.

ప్రశ్నిస్తే కొనుగోలు చేశామంటూ సమాధానం!

భూమిని చదును చేస్తున్న విషయాన్ని గమనించిన స్థానికులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. ఈ భూమిని ఏ ప్రాతిపదికన చదును చేస్తున్నారని ప్రశ్నించగా, తాము భూమిని కొనుగోలు చేశామని సదరు వ్యక్తులు సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే అందుకు సంబంధించిన ఆధారాలపై స్పష్టత ఇవ్వకుండా సుమారు అరగంటలో పనులు ముగించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు.

రెవెన్యూ అధికారులు స్పందించేదెప్పుడు?

ప్రభుత్వ భూమిలో హద్దురాళ్లు తొలగించి చదును చేసిన ఘటనపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. సర్వే నంబర్ 5లోని భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ భూమిగా నిర్ధారణ అయితే తిరిగి హద్దులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారులు ఇప్పటికైనా దృష్టి సారిస్తారా అన్నది వేచి చూడాలి.



మరో 5 జిల్లాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం - లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ తరహాలో ఇందిరమ్మ టవర్లు నిర్మించనున్న 5 నగరాల్లో ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండలో నివసిస్తున్న అల్పాదాయ కుటుంబాలు డిసెంబర్ 5 వరకు మీ సేవ ద్వారా రూ.10 వేల డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు ప్రకటించింది.మరో 5 జిల్లాల్లో విస్తరిస్తున్న ఇందిరమ్మ టవర్లుహైదరాబాద్ క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్లను మరో 5 జిల్లాలకు విస్తరిస్తున్న ప్రభుత్వం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండలో డిమాండ్ సర్వే చేపట్టిన హౌసింగ్ బోర్డు, అల్పాదాయ కుటుంబాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. హౌసింగ్ బోర్డు భూముల్లో రూ.204 కోట్లతో 2,400 ఎల్?ఐజీ ఫ్లాట్లను ప్రభుత్వం నిర్మించనుంది.డిసెంబర్ 5 వరకు మీసేవ ద్వారా దరఖాస్తుమొదటి విడతలో ఒక్కో జిల్లాలో జీ+5 టవర్లలో 480 ఫ్లాట్లు నిర్మిస్తారు. ఒక్కో ఫ్లాటుకు రూ.8.5 లక్షల నిర్మాణ వ్యయం కానుంది. అందులో రూ.5 లక్షల ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం ఇవ్వనుండగా, మిగతా రూ.3.5 లక్షలను లబ్ధిదారులు 4 విడతల్లో చెల్లించాలి. వార్షికాదాయం రూ.6 లక్షలలోపు ఉండి ఆ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇళ్లులేని స్థానికులే ఇందుకు అర్హులు. రూ.100 ఫీజు, రూ.10 వేల డిపాజిట్ చెల్లించి మీ సేవ ద్వారా డిసెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు తెలిపింది.



2లో

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలిసిన

జేఏసీ రాష్ట్ర కమిటీ



ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో చింతూరు:ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయవాడలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతులు సమర్పించారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌ను కలిసి సమ్మె కాలానికి సంబంధించిన ఐదు రోజుల వేతనం చెల్లింపు,100 శాతం గ్రాస్ జీతం అంశాలపై చర్చించారు.

అనంతరం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులను కలిసి నిధి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు, ఔట్‌సోర్సింగ్ ఖాళీల భర్తీ తదితర అంశాలను వివరించారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ కోటేశ్వరరావు, కన్వీనర్ అజయ్,కో-చైర్మన్ జోగారావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సజావుగా సాగిన మండల స్థాయి సమీక్షా సమావేశం

- కరువు మండలంగా ప్రకటించాలని సర్పంచుల విజ్ఞప్తి
- 20 మంది సర్పంచులకు గాను 13 మంది హాజరు
- గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజాప్రతినిధులు
- ఎల్‌నినో ప్రభావం.. నీటి సంరక్షణపై ప్రత్యేక అవగాహన

జమ్మికుంట, జోర్దార్ ప్రతినిధి:జమ్మికుంట మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశం సజావుగా సాగింది. మండలంలోని మొత్తం 20 మంది గ్రామ సర్పంచులకు గాను 13 మంది సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిపై సమాధానాలు ఇచ్చారు. అధికారుల స్పందన పట్ల సర్పంచులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.





కరువు మండలంగా ప్రకటించాలని వినతి

మండలంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జమ్మికుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సర్పంచులు సమావేశంలో కోరారు. దీనిపై స్పందించిన అధికారులు సర్పంచుల విజ్ఞప్తిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ఎల్‌నినో ప్రభావంపై అవగాహన

రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి లింగారెడ్డి సూచించారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, నీటి వృథాను అరికట్టి ప్రతి నీటి చుక్కను సంరక్షించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యం

నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలు, జలసిరి కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో నీటి వనరులను కాపాడుకోవడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడం వంటి చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ సుధాకర్, వివిధ గ్రామాల సర్పంచులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రిమ్స్ ఎదుట

కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేవేందర్ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆదిలాబాద్ రిమ్స్ ఎదుట కాంట్రాక్ట్ కార్మికులు ఒక గంట పాటు నిరసన ధర్నా చేపట్టారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని వారు కోరారు.



టేకుమట్ల ఎంఎస్ఎఫ్

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



- మండల అధ్యక్షుడిగా కోండ్ర పవన్ కుమార్..
- అధికార ప్రతినిధిగా మచ్చ రాకేష్ మాదిగ

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ, జిల్లా నాయకులు సోముల శ్రీనివాస్ మాదిగ, మడిపల్లి సుమన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోగా, మండల అధ్యక్షుడిగా కోండ్ర పవన్ కుమార్, అధికార ప్రతినిధిగా మచ్చ రాకేష్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ విద్యార్థుల ఐక్యత, హక్కుల పరిరక్షణతోపాటు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు రాం రాంచందర్ మాదిగ, దూడపాక శ్రీనివాస్ మాదిగ, టేకుమట్ల మండల ఎంఎస్పీ గౌరవాధ్యక్షుడు అంబాల సారయ్య మాదిగ, అధికార ప్రతినిధి అక్కల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి ఇల్లందుల శంకర్ మాదిగ, కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎంఎస్పీ మండల కార్యదర్శి మచ్చ రాములు మాదిగ,

బోయిని కిష్టయ్య మాదిగ, రాం కృష్ణ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల

భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్) వరంగల్‌లో ఖాళీగా ఉన్న రెండు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు తెలిపారు.అర్హత,ఆసక్తి కలిగిన రిటైర్డ్, నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

విజువల్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగంలో ఒక పోస్టు, సైన్స్ అండ్ పెడగాజీ ఉర్దూ మీడియం విభాగంలో మరో పోస్టు ఖాళీగా ఉన్నాయి. పోస్టులను బట్టి నెలకు రూ.15,600, రూ.23,400 గౌరవ వేతనం చెల్లించనున్నారు.

దరఖాస్తుదారుల వయసు 65 ఏళ్లలోపు ఉండాలి. అర్హులు నవంబర్ 13 నుంచి 16 వరకు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలి.

నవంబర్ 19న డెమో, ఇంటర్వ్యూ నిర్వహించి, నవంబర్ 20న ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు.

ఎంపికైన వారు నవంబర్ 21న విధుల్లో చేరాలని ప్రధానాచార్యులు సూచించారు.

బాధితులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం

- డిసిసి

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ ఖానాపూర్ చెరువు సుందరీకరణ పనుల నేపథ్యంలో చెరువు పక్కన నివాసం ఉంటున్న 122 ఇళ్ల యజమానులకు అదిలాబాద్ మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ కొలిపుర కాలనీని సందర్శించి బాధితులను పరామర్శించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా, ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



హుజూరాబాద్ క్లబ్ ఎన్నికల్లో పాత్రికేయుల హవా

- కార్యదర్శి పదవికి బరిలో కట్కూరి మల్లారెడ్డి

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఈ నేల15న జరగనున్న హుజూరాబాద్ క్లబ్ కార్యవర్గ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. గత పదేళ్లుగా ఏకగ్రీవంగా నియామకాలు జరుగుతుండగా,ఈసారి 326 మంది ఓటర్లతో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి.

కార్యదర్శి పదవికి కట్కూరి మల్లారెడ్డి,మచ్చ నారాయణరెడ్డి పోటీ పడుతుండగా,ఉపాధ్యక్ష పదవికి పుల్లూరి ప్రభాకర్‌రావు,కంకనాల విజయరెడ్డి, గౌరు సమ్మిరెడ్డి బరిలో ఉన్నారు.సంయుక్త కార్యదర్శి,కోశాధికారి, కార్యవర్గ సభ్యుల పదవులకు కూడా పలువురు పోటీ చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో పాత్రికేయుల పాత్ర కీలకంగా మారింది. 35 ఏళ్లుగా జర్నలిజంలో కొనసాగుతున్న కట్కూరి మల్లారెడ్డి కార్యదర్శి పదవికి పోటీ చేస్తుండగా,సీనియర్ పాత్రికేయులు కేసిరెడ్డి నర్సింహారెడ్డి,గడ్డం ధర్మారెడ్డి ఈసీ సభ్యులుగా బరిలో నిలిచారు.వీరితో పాటు సీనియర్ కళాకారుడు



,సామాజిక సేవకుడు డాక్టర్ విష్ణుదాసు గోపాల్‌రావు కూడా పోటీలో ఉన్నారు.

పాత్రికేయులకు క్లబ్ సభ్యుల నుంచి మద్దతు లభిస్తుండటంతో ఈ సారి ఎన్నికల్లో వారు కీలకంగా మారనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అభ్యర్థుల గెలుపుపై ఉత్కంఠ నెలకొంది.

మాచర్ల రమణయ్యకు నాయకుల నివాళులు



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన మాచర్ల రమణయ్య సంవత్సరీక కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ హాజరై రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రమణయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఒకటో వార్డు సభ్యుడు మేకల సుదర్శన్, బండి ప్రసాద్, వాడ్నాల మహేందర్, ఏరివెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర

కార్యవర్గ సభ్యుడిగా నారాయణ



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆదిలాబాద్‌కు చెందిన బోండ్ల నారాయణ నియమితులయ్యారు. గురువారం ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే పాయల్ శంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం ఆయనని శాలువాతో సత్కరించి అభినందించారు. తనకు ఈ బాధ్యత అప్పగించడంలో కృషి చేసిన ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్‌కు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులకే ఆసరా పెన్షన్లు

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి..
- నూతన పెన్షన్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి)అర్హులైన వారికే ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి స్పష్టం చేశారు. గురువారం టేకుమట్ల మండల కేంద్రంతో పాటు అంకుషాపూర్, రామక్కపేట్‌పూర్ (టి), రాఘవరెడ్డిపేట, ఆరేపల్లి, గుమ్మడవెల్లి, కుందనపల్లి, వెల్లంపల్లి, దుబ్యాల, మందలోరిపల్లి, పంగిడిపల్లి, సోమనపల్లి గ్రామాల్లో నూతనంగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న వితంతువులు, గౌడ, వికలాంగులు, చేనేత వర్గాల లబ్ధిదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వివిధ గ్రామాల్లో వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న డ్రైనేజీ, సోక్‌పిట్‌లు, కమ్యూనిటీ సోక్‌పిట్‌లు, బోర్‌వెల్ రీచార్జి నిర్మాణాలు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఆరేపల్లి గ్రామంలో 96 మంది కూలీలతో కొనసాగుతున్న ఉపాధి పనులను సందర్శించి మస్టర్లను తనిఖీ చేశారు. పనుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అమలవుతున్న వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి పనుల్లో నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు పూర్తిచేస్తేనే నిర్ణీత కూలి లభిస్తుందని తెలిపారు. కూలీలు నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అజ్మీర వసంత్ రామ్, ఏపీవో రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాదరావు, ఆయా గ్రామాల సర్పంచులు మాట్ల శ్రీనివాస్, తోట సునీత, గునిగంటి రజిని, వంగ శ్రీలత, కుర్రె మల్లయ్య, వెంకట రమణారెడ్డి, పొన్నం సాంబయ్య, కూర వెంకట రాజిరెడ్డి, సంఘీ అంజలి, మారం రచన, గంధం సారయ్య, రామ్ ఉమా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట

మాల సంక్షేమ సంఘం దీక్ష



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల కేటాయింపును వ్యతిరేకిస్తూ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్లను వెంటనే సవరించాలని కోరారు. రోస్టర్ పాయింట్లలో సవరణ జరిగేంత వరకు రాష్ట్రంలో ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయవద్దని ఆయన డిమాండ్ చేశారు.

మా ఊర్లకు 80 ఏళ్లు గడిచినా రోడ్లు లేవు



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:తలమడుగు మండలంలోని దేవాపూర్, బరంపూర్, చర్లపల్లి, ఝరి, రత్నాపూర్ గ్రామాలను తుడుం దెబ్బ నాయకులు సందర్శించి సమస్యలను పరిశీలించారు. రాష్ట్ర అధ్యక్షుడు గొడం గణేష్ మాట్లాడుతూ దేవాపూర్ చెక్‌పోస్టు నుంచి పునాగూడ వరకు, ఝరి నుంచి రత్నాపూర్ వరకు రోడ్లు మంజూరు చేయాలని, తలమడుగును కరువు మండలంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.


కార్యక్రమంలో నాయకులు, సర్పంచులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంపేడు గ్రామంలో అంగన్‌వాడీ
భవన నిర్మాణానికి తొలి అడుగు

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలంలోని ఎంపేడు గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మార్గం సుగమమైంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భవన నిర్మాణంలో భాగంగా శిథిలావస్థకు చేరిన పాత పాఠశాల భవనాన్ని తొలగించే పనులను సర్పంచ్ ఇసంపల్లి హారిక ఆధ్వర్యంలో ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రం మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కోటగిరి సతీష్‌గౌడ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పనులు ప్రారంభం కావడంతో గ్రామంలో హర్షం వ్యక్తమైంది.



ఒక సామాన్యుడి ప్రశ్న



ఈ నగను ఉంచుకోవడం దొంగతనమేనని
నిర్ధారించడంతో దుఃఖంలో మునిగిపోతారు

ఈ విషయాన్ని తట్టుకోలేని తవసి
కొడుకు ఆత్మహత్యకు పాల్పడతాడు
ఒళ్లంతా గాయాలతో ఆస్పత్రిలో చేరుతాడు
ఈ విషాద భరితమైన కుటుంబ కథనం
సోషల్ మీడియా ద్వారా వైరల్ కావడంతో
బంగారు పథకాన్ని సముద్రంలో వదిలేసింది
నేనేనని ప్రసిద్ధ హీరో భార్య ప్రకటిస్తుంది

భర్త జ్ఞాపకాల్ని మర్చిపోవడానికి
రామేశ్వరం సముద్రంలో నగను వదిలేశానని
ఆ జాలరి దొంగ కాదని చెప్తుంది
ఆ జాలరి నిజాయితీ వెళ్లడవుతుంది
ఇక్కడే ఆగితే మామూలు కథగానే ఉండేది
చేయని నేరానికి నన్ను బాధ్యున్ని చేశారని
నా పరువుకు మర్యాద లేదాని అడుగుతాడు

అతని ప్రశ్నలకు సమాజం స్పందిస్తుంది
ప్రజలంతా ఆ కుటుంబానికి మద్దతుగా
నిలబడి ఉద్యమిస్తుంటారు
చివరికి ముఖ్యమంత్రి కల్పించుకొని
ఆ జాలరి కుటుంబం పరువు సమస్య
వ్యవస్థలోని అందరికీ కనువిప్పు కావాలని
దినపత్రికల ద్వారా పోస్టర్ల ద్వారా
అతను నిరపరాధి అని ప్రకటిస్తుంది

పది లక్షల సహాయం ప్రకటిస్తే
ఆ జాలరి కుటుంబం తిరస్కరించి
తమ ఆత్మ గౌరవాన్ని చాటుకుంటుంది
చిరునవ్వులతో బొమ్మలను వీధుల్లో
అమ్ముతుంటే సామాన్యుడికి దక్కిన
అసామాన్యమైన విజయమనిపిస్తుంది
పేదల పట్ల వ్యవస్థలోని కుళ్ళును
నిర్భయంగా నిలదీస్తున్న తవసి ప్రశ్న
పరువుకు వెలగట్టేది ఎవరు?

పరువుకు వెలగట్టేది ఎవరు?
ఒక సామాన్యుడి ప్రశ్న
పరువుకు ఖరీదును నిర్ణయించే
అధికారమెవరిది?
రామేశ్వరంలో ఒక జాలరి కుటుంబం
స్వశక్తిని నమ్ముకుని జీవిస్తుంటారు
స్వార్థపు ఆలోచనల్లేని
అతి సామాన్యమైన కుటుంబమది

భక్తులు తీర ప్రాంతంలోని
సముద్రంలో పడేసే చిల్లర డబ్బులను
వెతుక్కొనే పేదవాడు తవసి ముత్తు
చేపలు కూడా పడుతుంటాడు
దేవాలయ వీధుల్లో తోపుడు బండిపై
బొమ్మలు కూడా అమ్ముతుంటాడు
అనుకోకుండా ఒకసారి సముద్రంలో
విలువైన బంగారు పతకం దొరుకుతుంది

నిజాయితీగా అక్కడున్న పోలీసుకు
అప్పగించాలని వెళ్తాడు
దాన్ని పరిశీలించిన పోలీస్
ఒక రత్నాన్ని తీసి అమ్ముకుంటాడు
ఆ ఖరీదైన పురాతన వస్తువును
తన దగ్గర ఉంచుకోవద్దని
పోలీస్ స్టేషన్లో అప్పజెప్పడానికి వెళ్తే
చేయని నేరానికి బాధితుడవుతాడు

కొందరు పోలీసులు కుమ్మక్కై
జాలరిపై దొంగతనం మోపుతారు
గతంలో జరిగిన దొంగతనాన్ని
అతని మీదకి నెట్టి కేసు పెడతారు
గుడి పూజారులు నగ తమదికాదంటారు
నేను దొంగతనం చేయలేదని
ఈ విలువైన నగ సముద్రంలో
దొరికిందని చెప్పినా పట్టించుకోరెవరు

ఆ బీద కుటుంబానికి అండగా
లాయర్ కాంచన వాదన పటిమతో
వాదించి జామీన్ మంజూరు చేయిస్తుంది
సముద్రంలో దొరికింది ఈ నిధి కాబట్టి
ప్రాసిక్యూటర్ ప్రభుత్వానికి చెందుతుందంటారు
వంద సంవత్సరాల పురాతనమైన



గోపగాని రవీందర్
9440979882

అన్యాయాన్ని ఎధిరించిన ధిక్కార స్వరం కాళోజీ నారాయణ రావు

(నవంబర్ 13 న ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు వర్ధంతి

"తెలుగు బిడ్డవు రోరి తెలుగు మాట్లాడుటకు సంకోచ పడియెదవు సంగతేమిటిరా? అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలిశీచు ఆంధ్రుడ! చావవేటికిరా.ఈ మాటలు అన్నది ఎవరో కాదు.ప్రముఖ కవి,రచయిత మాటల మాంత్రికుడు ధిక్కార స్వరాన్ని వినిపించి, అందరి గొడవ ను తన గొడవ గా భావించిన అక్షర యోధుడు మన "కాళోజీ నారాయణ రావు".రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ సెప్టెంబరు 9, 1914 న జన్మించారు. కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. ఆయన రాజకీయ సాంఘికచైతన్యాల సమాహారం.కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి,గొంతుక కాళోజి.పుట్టక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా చేసి గౌరవిస్తున్నది.వరంగల్‌లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది.తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి-అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు.ఆయన 1914, సెప్టెంబరు 9 న కర్ణాటక రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. ఆయన తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు.కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయిత గా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి హన్మకొండ కి



తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడి కొండ లో స్థిరపడింది.ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయపాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీ లోనూ, హన్మకొండలోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939లో హైదరాబాదులో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రం లో పట్టా పొందాడు.

1930 నుంచే కాళోజీ గ్రంథాలయోద్యమం లో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయరానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది.మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు.

రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్యసాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు ఆయనకు నగర బహిష్కరణశిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియావిశ్వవిద్యాలయంవిద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర ఎనలేనిది.1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. 1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికయ్యాడు. కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వంపద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు. అతని మరణానంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేసారు.కాళోజీ జన్మించిన అయిదారు నెలలకే రమాబాయమ్మ చనిపోవడంతో అన్నే అమ్మగా మారి తమ్ముడు కాళోజిని పెంచి పెద్దచేశాడు. కాళోజి రామేశ్వరరావు ఆయన అన్న, ఉర్దూ కవి. తమ్ముడికన్నా అన్న ఆరు సంవత్సరాలు పెద్ద. కాళోజీ రామేశ్వరరావు 'షాద్' పేరుతో ఉర్దూ కవిత్వం రాశాడు. తమ్ముడి చురుకుతనం వల్ల ఆయన ప్రభ వెనకబడిపోయినా వాళ్లిద్దరూ అన్యోన్యంగా కలిసిమెలిసి బతికారు. న్యాయ శాస్త్రం చదివుండీ కాళోజీ ఏనాడూ రూపాయి సంపాదించకపోయినా ఆయనే ఇల్లు గడుపుతూ వచ్చాడు. ఒకవిధంగా తండ్రి తర్వాత తండ్రిలా జీవించుతూ వచ్చాడు.

1996 లో రామేశ్వరరావు చనిపోయినప్పుడు, 'నేను నా ఆరవయేట మా అన్న భుజాల మీదికెక్కినాను. ఆయన మరణించేదాకా దిగలేదు. నేను ఆయన భుజాల మీదికి ఎక్కడం గొప్ప కాదు. 70 ఏళ్ల వరకూ ఆయన నన్ను దించకుండా ఉండడం గొప్ప.' అన్నాడు.ఆయన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు మరియు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యక్ష నిగనూ, 1957-61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగానూ ఉన్నారు. 1977లోసత్తుపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు కానీ ఓడిపోయాడు.1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన సంస్థ తన పద్మాలుగో ప్రచురణగా ప్రచురించింది.నిజాం రాజు ఆగ్రహించి కాళోజికి వరంగల్ నగర బహిష్కారం విధించాడు.

కాళోజి మరింత తీవ్రంగా అంకితభావంతో అక్షరం సంధించారు. 1939, 1943 ల రెండు సార్లు జైలుకి పోవాల్సివచ్చింది.ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి తెలంగాణా ప్రత్యేక సంచిక వెలువరించాడు. విశాలాంధ్ర కావాలనీ కోరినాడు. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణా కావాలనీ వాదించిన ధీశాలి కాళోజీ మాత్రమే అని చెప్పవచ్చు.

ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రమహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి ప్రమేయం మెండుగా ఉంది.పి.వి.నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంల, రాజకీయాల్లో మార్గదర్శనం చేశారు.విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969 ల ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశారు.ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకునుడు, మనను మనం తక్కువ చేసుకున్నట్లె. ఈ బానిస భావన పోవాలె. నే నెన్నో సార్లు చెప్పిన. భాష రెండు తీర్లు - ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష. పలుకు బడుల భాషగావాలె. తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు-సంకోచ పడియెదవు సంగతేమిటిరా? అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు-సకిలించు ఆంధ్రుడా! చావవేటికిరా .

ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక,పుటక నీది-చావు నీది-బతుకంతా దేశానిదీ ఇలాంటి ఎన్నో మాటలు చెప్పిన కాళోజీ జీవితాంతం తెలంగాన వాదిగా జీవించారు.వీరు నవంబరు 13,2002న మరనించారు.వీరి జయంతి ని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం గా పాటిస్తారు..వీరి జీవిత చరిత్ర ని ప్రతి కవి, రచయిత అధ్యయనం చేయాలి.

(నవంబర్ 13 న "అన్యాయాన్ని ఎధిరించిన ధిక్కార స్వరం కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా

కామిడి సతీష్ రెడ్డి.
భూపాల్ పల్లి జిల్లా
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్య క్షులు
9848445134

మండల ప్రథమ విద్యార్థినికి
10 వేల ప్రోత్సాహక బహుమతి



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ మండలంలో గత విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కల్లెపు అభినవ శ్రీకి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేసింది.

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు క్రాంతి కుమార్, రజినిలకు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ సతీష్ కుమార్, హుజూరాబాద్ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ ఖన్నా చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అభినవ శ్రీ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డివిజనల్ మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించినట్లు తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలోనూ ఈ ప్రోత్సాహకాలను కొనసాగిస్తామని బ్రాంచ్ మేనేజర్ రాజేష్ ఖన్నా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గంకిడి సమ్మిరెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో పీఎం-రాహత్ పథకాన్ని
సమర్థవంతంగా అమలు చేయాలి



- సిజేరియన్ ప్రసవాలపై ఆడిట్ నిర్వహించాలి
- హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలి
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో బాధ్యతాయుతంగా భాగస్వాములై పీఎం-రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఈ పథకం ద్వారా గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స అందించాలని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రులు సహకరించాలని కోరారు. పథకానికి సంబంధించిన వివరాలను టీఎంఎస్ పోర్టల్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో ఆసుపత్రుల వివరాలు, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ సేవలు, ప్రసవాలు, ఇతర వైద్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. సిజేరియన్ ప్రసవాల సంఖ్యపై ఆడిట్ నిర్వహించి, వైద్యపరమైన అవసరం ఉన్నప్పుడే సిజేరియన్లు చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు.అలాగే హెచ్‌ఐవీ, టీబీ, క్యాన్సర్ వంటి వ్యాధుల వివరాలను సంబంధిత పోర్టళ్లలో నమోదు చేయాలని, ఐడీఎస్పీ మార్గదర్శకాల ప్రకారం నివేదికలు సమర్పించాలని తెలిపారు. నవజాత శిశువులకు అవసరమైన టీకాలు అందించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు వైద్య ఆరోగ్య శాఖకు సహకరించాలని కలెక్టర్, డీఎంహెచ్ఓ కోరారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రజిత, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు
తాగునీటి సరఫరాపై సమీక్ష



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఎల్‌నినో ప్రభావం కారణంగా తాగునీటి కొరత ఏర్పడకుండా అన్ని తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని రెవెన్యూ డివిజనల్ అధికారి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హుజూరాబాద్‌లో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. తాగునీటి వనరుల ప్రస్తుత స్థితిగతులను అంచనా వేయడంతో పాటు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

అనంతరం మండల ప్రత్యేక అధికారి జలకుమారి నాయక్‌వాడి, రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై 45 రోజులకోసారి నిర్వహించే మండల పరిషత్ సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యానవన, మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖల అధికారులు ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు పలు సూచనలు చేశారు.

సమావేశంలో ఎంపీడీవో, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గాలివీడు జడ్పీటీసీ సుగావాసి ప్రసాద్ బాబుకు ఘన సన్మానం

- 30,656 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంపై గుర్రంకొండ కూటమి నేతల హర్షం

అన్నమయ్య,జోర్దార్ ప్రతినిధి:ఇటీవల జరిగిన గాలివీడు మండల జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 30,656 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించిన సుగావాసి ప్రసాద్ బాబును గుర్రంకొండ మండల కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు నక్క గోపి, నక్క సతీష్, శంకర తదితరులు ప్రసాద్ బాబుకు పూలమాలలు, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో భారీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గాలివీడు మండల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా
మదార్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

● జిల్లాలో ఇంటర్ విద్యాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా



మంచిర్యాల, జోర్దార్ ప్రతినిధి:మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా చి. మదార్ గౌడ్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యను మరింత అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, విద్యారంగంలో నూతన విధానాలు, ఆధునిక బోధనా పద్ధతులను అమలు చేస్తూ అన్ని కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల మధ్య సమన్వయం పెంపొందిస్తూ విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో నూతన పోకడలను అందిపుచ్చుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తామని మదార్ గౌడ్ తెలిపారు. పదోన్నతిపై జిల్లా స్థాయి బాధ్యతలు చేపట్టిన ఆయనకు పలువురు విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో దళారుల దోపిడీని అరికట్టాలి

● మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోళ్లు.. అధికారుల పర్యటనలో రైతుల ఆవేదన



సైదాపూర్,జోర్దార్ ప్రతినిధి:రైతుల ధాన్యం కొనుగోళ్లలో దళారుల దోపిడీ జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన విధానాన్ని ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రాయికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు డీఎం రజినీకాంత్, డీఎస్ఓ నర్సింగరావు, డీటీ విజయ్ సందర్శించి ధాన్యం నిల్వలు, వరి కోతలు, సన్న, దొడ్డు ధాన్యం కొనుగోళ్ల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను, దళారుల దోపిడీని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సరైన సమాధానాలు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాయికల్‌లో కొందరు దళారులు క్వింటాల్ ధాన్యాన్ని రూ.2,300కే కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2,461 కంటే రూ.161 తక్కువ చెల్లిస్తున్నారని రైతులు ఆరోపించారు. అంతేకాకుండా ప్రతి లక్ష రూపాయల చెల్లింపుపై రూ.1,500 క్యాష్ కటింగ్, రూ.300 మెయింటెనెన్స్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు.

ప్రతి బస్తాకు 67.50 కిలోల ధాన్యం తూకం వేస్తూ, పాత కాంటాలు ఉపయోగిస్తున్నారని, చెల్లింపులు మాత్రం 65 కిలోల ప్రాతిపదికన చేస్తున్నారని పేర్కొన్నారు. మద్దతు ధరలో కోతలు, అదనపు తూకం, ఇతర ఛార్జీలతో రైతులు క్వింటాల్‌కు సుమారు రూ.295 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దళారుల దోపిడీని అరికట్టి, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు, రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో
గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:వరంగల్‌లోని ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ సంచాలకుల ఆదేశాల మేరకు ఆరోగ్యం,శారీరక విద్య (హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) విభాగంలో ఒక పోస్టును భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుకు ఎం.పీ.ఈడీ విద్యార్హత కలిగి, ఎంపిక సమయానికి 65 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న రిటైర్డ్ లేదా నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి నెలకు రూ.15,600 గౌరవ వేతనం అందజేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో లభించే దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి, ఫొటోతో పాటు విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను జతచేసి నవంబర్ 13 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్‌లో సమర్పించాలి. నవంబర్ 16న తుది జాబితా ప్రకటించి, మెరిట్ ఆధారంగా 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసి నవంబర్ 19న డెమో, ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

ఎంపికైన అభ్యర్థుల జాబితాను నవంబర్ 20న ప్రకటించనున్నారు. ఎంపికైన వారు నవంబర్ 21న 2026-27 విద్యా సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీగా విధుల్లో చేరాలని ప్రధానాచార్యులు తెలిపారు.

టెన్త్ అబ్బాయి ఇంటర్ అమ్మాయి
ఏడు నెలల గర్భం,ఆర్ఎంపీ వద్ద ప్రసవం,శిశువు మృతి!

● వైద్య అర్హత లేకుండానే ప్రసవం చేసినట్లు ఆరోపణలు
● మృత శిశువును గుట్టుగా పూడ్చిపెట్టిన కుటుంబ సభ్యులు
● ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.. ఆర్ఎంపీపై చర్యలేవీ?



మెదక్,జోర్దార్ ప్రతినిధి:మైనర్ బాలిక గర్భం దాల్చిన విషయం ఏడు నెలల పాటు గోప్యంగా ఉండటం.. చివరకు కడుపునొప్పితో బాధపడుతున్న బాలికను కుటుంబ సభ్యులు స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లడం.. అక్కడ జరిగిన ప్రసవంలో శిశువు మృతి చెందడం.. ఆ తర్వాత మృత శిశువును ఎవరికీ తెలియకుండా పూడ్చిపెట్టడం.. మెదక్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.

ప్రేమ వ్యవహారం.. ఏడు నెలలుగా గోప్యం!

మెదక్ జిల్లా పాపన్నపేట మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటర్ చదువుతున్న బాలిక, పదో తరగతి చదువుతున్న బాలుడి మధ్య ప్రేమ వ్యవహారం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చినప్పటికీ, ఆ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియకుండా ఇద్దరూ గోప్యంగా ఉంచినట్లు సమాచారం. ఇలా ఏడు నెలలు గడిచిన అనంతరం బాలికకు కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు గ్రామంలోని ఓ ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. పరీక్షించిన సమయంలో బాలిక గర్భిణి అని గుర్తించిన ఆర్ఎంపీ కుటుంబ సభ్యులకు విషయం తెలిపినట్లు తెలుస్తోంది.

అర్హత లేకుండానే ప్రసవం.. శిశువు మృతి!

బాలిక గర్భిణి అని తెలిసినప్పటికీ, సరైన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి తరలించకుండా ఆర్ఎంపీ వద్దే ప్రసవం జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో శిశువు మృతి చెందింది. అనంతరం కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా మృత శిశువును గుట్టుగా పూడ్చిపెట్టినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం.

ఆర్ఎంపీ బాధ్యతపై విచారణ ఏదీ?

ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పోలీసులు మృత శిశువు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. బాలిక వయస్సు, ఘటనకు సంబంధించిన పరిస్థితులపై విచారణ చేపట్టి పోక్సో తదితర చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. అయితే వైద్య అర్హత, అనుమతులు లేకుండా ప్రసవం నిర్వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? శిశువు మృతికి దారితీసిన పరిస్థితులపై వైద్యశాఖ విచారణ చేపట్టిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు మైనర్ బాలిక గర్భం దాల్చిన వ్యవహారం, మరోవైపు ఆర్ఎంపీ వద్ద ప్రసవం, శిశువు మృతి, ఆపై మృతదేహాన్ని గుట్టుగా పూడ్చిపెట్టడం వంటి పరిణామాలపై సమగ్ర విచారణ జరగాలని స్థానికులు కోరుతున్నారు. బాధ్యులెవరైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

దుబ్యాల గ్రామంలో సీఏఎస్ఓ కార్యక్రమం



● సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రతపై అవగాహన
● 12 లీటర్ల నాటు సారా పట్టివేత.. ఇద్దరిపై ఏడాది బైండోవర్



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:దుబ్యాల గ్రామంలో టేకుమట్ల ఎస్సై అమూల్య ఆధ్వర్యంలో సీఏఎస్ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్, మొగుళ్లపల్లి ఎస్సైతో పాటు సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అక్రమ నాటు సారా నిల్వలపై పోలీసులు తనిఖీలు నిర్వహించి, దుబ్యాల గ్రామానికి చెందిన పోలిదాసరి నీలమ్మ వద్ద ఆరు లీటర్లు, నాగురం నర్సమ్మ వద్ద ఆరు లీటర్లు కలిపి మొత్తం 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇద్దరినీ తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి ఏడాది పాటు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలు, నిల్వలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు.

గంటల వ్యవధిలోనే ఏటీఎం దొంగ అరెస్ట్!

● సీసీ కెమెరాలు తొలగించి చోరీకి యత్నం.. రైల్వే స్టేషన్ వద్ద నిందితుడి పట్టివేత



కామారెడ్డి,జోర్దార్ ప్రతినిధి:కామారెడ్డి పట్టణంలోని జేపీఎస్ఎన్ రోడ్డులో ఉన్న ఎస్బీఐ ఏటీఎంలో చోరీకి యత్నించిన నిందితుడిని కామారెడ్డి పోలీసులు గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు.

నవంబర్ 11 అర్ధరాత్రి ఏటీఎంలోకి ప్రవేశించిన మహారాష్ట్రలోని పర్భణి జిల్లాకు చెందిన మహేష్ జ్ఞానోబా బిందే (33), గుర్తుపట్టకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను తొలగించి, ఇనుప రాడ్‌తో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి నగదు చోరీకి ప్రయత్నించాడు. అలారం మోగడంతో నగదు తీసుకోకుండానే పరారయ్యాడు.

సాంకేతిక ఆధారాలతో వేగంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, స్వగ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న నిందితుడిని రైల్వే స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ నర్సింలు, హోంగార్డు మోహన్ రెడ్డిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల అప్రమత్తతతో గంటల వ్యవధిలోనే ఏటీఎం చోరీ యత్నం కేసు కొలిక్కి వచ్చింది.

వికారాబాద్ మండల పరిషత్
సర్వసభ్య సమావేశం

● జెడ్పీ సీఈఓ సుధీర్ ఆధ్వర్యంలో సమావేశం



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:వికారాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పీ సీఈఓ సుధీర్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ షూట్ బాల్ టోర్నీకి
వికారాబాద్ యువకుడు



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:నేపాల్ రాజధాని ఖాట్మండులో ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న తొలి అంతర్జాతీయ షూట్ బాల్ ఎమర్జింగ్ కప్ టోర్నమెంట్‌కు వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్‌పేట్ మండలం వెలిశాల గ్రామానికి చెందిన మహమ్మద్ ఆయాన్ ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్న ఆయాన్‌ను తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. భారతదేశం నుంచి ఈ పోటీలకు 12 మంది ఎంపిక కాగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి షూట్ బాల్ క్రీడలో ఎంపికైన ఏకైక క్రీడాకారుడు మహమ్మద్ ఆయాన్ అని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అంతర్జాతీయ టోర్నీలో ఆయాన్ ప్రతిభ చాటి తెలంగాణతో పాటు వికారాబాద్ నియోజకవర్గానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తన నియోజకవర్గంలోని క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయాన్ తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినుల ఆరోగ్యంపై
కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:వరంగల్ ఉర్సులోని మహాత్మా జ్యోతిరావు ఫూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, వసతి సౌకర్యాలను పరిశీలించారు.

చలికాలంలో ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వెచ్చని దుస్తులు ధరించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థినులకు సూచించారు.

గురుకులంలో ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదుల పెట్టెలో తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత రెడ్డి, ప్రిన్సిపాల్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

మానవత్వం చాటిన
హుజూరాబాద్ ట్రాఫిక్ పోలీసులు



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:విధి నిర్వహణలో నిజాయితీకి మానవత్వానికి పోలీసులు మారుపేరుగా నిలవాలని చెప్పే ఘటన హుజూరాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. రోడ్డుపై దొరికిన పర్సును ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి అందులోని నగదు, వ్యక్తిగత కార్డులతో సహా యజమానికి సురక్షితంగా అందజేసి ట్రాఫిక్ పోలీసులు తమ నిజాయితీని చాటుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎండి అంకుశావళి తన పర్సును పోగొట్టుకున్నారు. అదే సమయంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుళ్లు హెచ్ జీ శ్రీనివాస్, హెచ్ జీ. సంపత్ లకు ఆ పర్సు లభించింది. వెంటనే వారు బాధ్యతాయుతంగా స్పందించి పర్సును పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. ఎస్సై రవి ఆధ్వర్యంలో పర్సులోని వ్యక్తిగత కార్డులు, నగదును పరిశీలించి యజమాని ఎండి అంకుశావలకి తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సంపత్ ల నిజాయితీ, నిబద్ధత, మానవతా దృక్పథాన్ని ఎస్ఐ రవి అభినందించారు. ప్రజల రక్షణతో పాటు ప్రజల ఆస్తులకు భరోసా కల్పించడంలోనూ పోలీసులు ముందుంటారని విషయాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది. విధి నిర్వహణలో ఇలాంటి ఆదర్శప్రాయమైన ప్రవర్తన పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడమే కాకుండా ప్రజల్లో పోలీసుల పట్ల మరింత నమ్మకాన్ని పెంపొందిస్తుందని పలువురు ప్రశంసించారు.

గిరిజన విద్యార్థినులకు కలెక్టర్ దుప్పట్ల పంపిణీ



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:నెక్కొండలోని గిరిజన సంక్షేమ బాలబాలికల కళాశాల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, వసతి సౌకర్యాలను పరిశీలించి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.చలికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వెచ్చని దుస్తులు ధరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు 50 దుప్పట్లను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి పుష్పలత రెడ్డి, డీటీడీఓ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:వరంగల్ మండలం కొత్తపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కూల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డీఈఓ ప్రశాంత్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత రెడ్డి, టీఎస్ఎంఐడీసీ ఇంజనీర్లు అరుణ్ కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలను అధికారులు తప్పక పాటించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు.



మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల హెచ్ఓ డీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు, వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, సూచనలను ప్రతి పి.పి.సి. హెచ్ ఓ డి తప్పనిసరిగా పాటించాలని, పి సి ఎస్ ఎ పి రిజిస్ట్రేషన్ ప్రక్రియను జాప్యం లేకుండా పూర్తి చేయడంతో పాటు, నిర్దేశించిన 16 ప్రశ్నలకు సంబంధించిన వివరాల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తూ, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ,డి.పి.ఎం., మెప్మా పి.డి., ఇన్చార్జి జిల్లా సహకార అధికారి, డి.సి.ఎం.ఎస్. మేనేజర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూ రీ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



● కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్,(జోర్దార్ ప్రతినిధి):మర్పల్లి మండలం వీర్లపల్లి గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. సర్వేలో ఎలాంటి తప్పులకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు 24 గంటల ముందుగా పట్టాదారులకు నోటీసులు అందించాలని, భూముల హద్దులను కచ్చితంగా గుర్తించి విస్తీర్ణం వివరాలను రైతులకు అందజేయాలని సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, మహిళా సమైక్య భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి, అర్హులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

30 వేల జరిమానా.. చెల్లించాలని, గిరిజనుడిపై అటవీ శాఖ అధికారి విచక్షణారహితంగా దాడి !

● చేయని తప్పుకు, జరిమానా ఎలా చెల్లించాలంటూ, జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులకు బాధితుడు ముత్తయ్య విజ్ఞప్తి.



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బాగాల ముత్తయ్య (ఎస్టి) అనే గిరిజనుడిపై అటవీ శాఖ అధికారి డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్, బుధ వారం విచక్షణారహితంగా దాడి చేసినట్లు బాధితుడు భాగాల ముత్తయ్య ఆరోపించారు.

ఈ సందర్భంగా ముత్తయ్య జోర్దార్ ప్రతినిధితో మాట్లాడుతూ,జోగాపూర్ నుంచి పంది మాంసం తెచ్చుకున్నాననే ఆరోపణతో ఎలాంటి ఆధారాలు చూపించకుండా, తనకు 30 వేల రూపాయల జరిమానా విధించారని, వారి బాధ భరించలేక ప్రస్తుతం తన వద్ద 10 వేల రూపాయలు మాత్రమే ఉన్నాయని, మిగిలిన 20 వేలు మరుసటి రోజు చెల్లిస్తానని తెలిపినా, వినిపించుకోకుండా, ఉదయం నుండి కార్యాలయానికి ఎందుకు రాలేదంటూ, కార్యాలయంలోకి తీసుకెళ్లి, బల్లపై పడుకోబెట్టి లాఠీతో తీవ్రంగా కొట్టారని, అసభ్య పదజాలంతో దూషిస్తూ, తెల్ల కాగితంపై సంతకం ఎందుకు పెట్టావని, వెంటనే డబ్బులు కట్టాలని బెదిరించి విచక్షణారహితంగా దాడి చేసి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

తనను కొట్టవద్దని, కాళ్లు మొక్కి వేడుకున్నా కనికరం చూపలేదని, ముత్తయ్య కన్నీటిపర్యంత మయ్యారు.తాను గిరిజనుడినని, తనకు పంది మాంసం తీసుకువచ్చిన దానిలో ఎలాంటి ఆధారాలు, నిజాలు లేవని, ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని, బాధితుడు ముత్తయ్య, విజ్ఞప్తి చేస్తూ తనకు అటవీ శాఖ అధికారులతో ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు.


పండుగ రోజు సైతం పరేషాన్ చేసిన అటవీ సిబ్బంది.

ప్రతి సంవత్సరం దీపావళి రోజున నెన్నెల అటవీ ప్రాంతం నుండి పాలపోరుకను తీసుకొచ్చి అమ్ముకోవడం కొందరి రైతులకు అలవాటుగా మారింది, దానితో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం నెన్నెల ప్రాంతం నుండి పాల కొరకను ఎడ్లబండ్లపై తీసుకువస్తుంటే, బెల్లంపల్లి సమీపంలోని పెర్కపల్లి వద్ద అటవీ శాఖ సిబ్బంది బండ్లను అడ్డగించి ఒక్కో బండికి వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తేనే బండ్లను బెల్లంపల్లికి పంపిస్తామని, లేదంటే ఇక్కడే వదిలి పెట్టుకోవాలనీ అడ్డగించడంతో, విదిలేని పరిస్థితుల్లో డబ్బులు లేక పాల పొరుకను కొందరు రైతులు వదిలిపెట్టి పోయినట్టు సమాచారం, మూడు రోజులు ఎంతో కష్టపడి సేకరించిన పాలపోరుకను వదిలి వెళ్ళడం పలువురిని కంటతడి పెట్టించింది.

అయినా కనికరించని అటవీ శాఖ సిబ్బంది కొందరివద్ద బలవంతంగా మామూళ్ళు వసూలు చేసి వదిలిపెట్టినట్టుగా ఆలస్యంగా అందిన సమాచారం. సంఘటనతో బెల్లంపల్లి పట్టణంలో ఎంతో ఆర్భాటంగా సంతోషంతో పాలపోరుకతో షాప్‌లో ముందు పిల్ల ముందు అందంగా అలంకరించుకునే ప్రజలు ఈ సంవత్సరం నిర్వహించుకోలేక పోయారని ప్రచారం.

ఈ విషయమై నెన్నెల రేంజ్ అధికారి దయాకర్ ను వివరణ కోసమై చరవాణిలో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

జోర్దార్ వార్తకు స్పందించిన ప్రభుత్వం



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE SUPERINTENDENT, GOVERNMENT GENERAL HOSPITAL, KARIMNAGAR.
Rc.No.E1//GGH-KNR/2026
Date: 12-11-2026.

OFFICE ORDER

Sub: - Estt- GGH-Karimnagar - Dr. Shilpa, Dy.Civil Surgeon RMO of GGH., Karimnagar is Allotted the duties of Civil Surgeon RMO - Orders - Issued.

Ref:- 1. Procdgs Rc.No.SPL/DME/TG/2026,Dated: 07.11.2026 of the Director of Medical Education, Koti, Hyderabad, Telangana.
2.Rc.No: E1/3418/GGH-KNR/2026, Date:10.11.2026 of this office.

@@@@

With reference to the subject cited, Dr.B.Shilpa, Deputy Civil Surgeon of this hospital is hereby allotted the duties of Civil Surgeon RMO, due to heavy work load and smooth functioning of the Hospital administration to avoid the hardships, in addition to her normal duties with immediate effect until further orders.

● డాక్టర్ నవీనాను హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు

● కరీంనగర్ ఆసుపత్రిలో వైద్య విద్యా శాఖ వైద్యులకే ప్రాధాన్యం

కరీంనగర్, జోర్దార్ ప్రతినిధి:కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గాడి తప్పిన పరిపాలన, అక్రమ డిప్యూటేషన్లు, వైద్య సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులపై నెల రోజుల క్రితం జోర్దార్ తెలుగు దినపత్రిక ప్రచురించిన కథనానికి ప్రభుత్వం స్పందించింది. ఆసుపత్రిలో నెలకొన్న పరిస్థితులపై దృష్టి సారించిన వైద్య ఆరోగ్య శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గతంలోనే హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి బదిలీ అయినప్పటికీ కరీంనగర్ ఆసుపత్రిలోనే కొనసాగుతున్న డాక్టర్ నవీనాను హుజూరాబాద్ ఆసుపత్రికి రిలీవ్ చేస్తూ కరీంనగర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో ఆసుపత్రి ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతున్నట్లు సమాచారం.కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటేషన్ సిబ్బంది వ్యవహారం, విధుల కేటాయింపులు, నర్సింగ్ సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై జోర్దార్ ప్రచురించిన కథనం వైద్య ఆరోగ్య శాఖలో చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకునే దిశగా అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అత్యవసర వైద్య విభాగాల్లో వైద్య విద్యా శాఖ పరిధిలోని రెగ్యులర్ వైద్యులు, నర్సింగ్ అధికారులకు ప్రాధాన్యం కల్పించాలన్న డిమాండ్‌కు ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆసుపత్రిలో పరిపాలనా వ్యవస్థను గాడిలో పెట్టి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తే మార్పు సాధ్యమేనని మరోసారి నిరూపిస్తూ జోర్దార్ ప్రచురించిన కథనంపై ప్రభుత్వం స్పందించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

10 దుకాణాలకు పెనాల్టీలు

● కలెక్టర్



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లాలో బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ఇప్పటివరకు 52 హోల్‌సేల్, 85 రిటైల్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లఘించిన 3 హోల్‌సేల్, 7 రిటైల్ దుకాణాలపై పెనాల్టీలు విధించినట్లు తెలిపారు. బీపీటీ, కేఎన్ఎం బియ్యం కిలో రూ.66, తెలంగాణ సోనా రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రూ.79గా ధరలు నిర్ణయించామన్నారు. ఫిర్యాదులు చేయాలని సూచించారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి



● ఏఈఓ రవితేజ

పెద్దపల్లి జిల్లా: సుల్తానాబాద్ మండలం చిన బోంకూర్ గ్రామంలో క్షేత్ర బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ రవితేజ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ పంటల సాగు చేపట్టాలని కోరారు.కేవీకే శాస్త్రవేత్త వినోద్ మాట్లాడుతూ పంట అవశేషాలను, వరి దుబ్బాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని సూచించారు. ఇలా చేయడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. నేల పరిరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రవితేజ, కేవీకే శాస్త్ర వేత్త వినోద్, కృషి సఖీలు మంజుల, స్వప్నతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో పట్టపగలే ప్రభుత్వ భూముల కబ్జా!



● ప్రభుత్వ హద్దురాళ్లు తొలగించి మూడు గుంటల భూమి చదును

● అడ్డుకున్న స్థానికులకు పొంతనలేని సమాధానాలు.. రెవెన్యూ అధికారులు స్పందించేదెప్పుడు?

పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి:పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణల పరంపర కొనసాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందా? అన్న అనుమానాలకు తాజా ఘటన బలం చేకూరుస్తోంది. పెద్దపల్లి పట్టణంలోని బండారికుంట ప్రాంతంలో ప్రభుత్వ భూమిని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పట్టపగలే చదును చేయడం స్థానికంగా కలకలం రేపింది.

బండారికుంటలోని సర్వే నంబర్ 5లో అబ్కారీ శాఖ కార్యాలయానికి సమీపంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మూడు గుంటల భూమిపై గురువారం కొందరు వ్యక్తులు కన్నేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించి, ఎలాంటి అనుమతులు ఉన్నాయో స్పష్టం చేయకుండానే భూమిని చదును చేసినట్లు సమాచారం.

అడ్డుకున్నా.. తగ్గని ఆక్రమణ యత్నం!

భూమిని చదును చేస్తున్న విషయాన్ని గమనించిన స్థానికులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ భూమిని ఎందుకు చదును చేస్తున్నారని ప్రశ్నించగా, తాము ఈ భూమిని కొనుగోలు చేశామని చెప్పినట్లు స్థానికులు వెల్లడించారు. అయితే కొనుగోలు పత్రాలు, ఇతర ఆధారాలపై స్పష్టత ఇవ్వకుండా సుమారు అరగంటలో పనులు ముగించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.

ప్రభుత్వ భూమి అని తెలిసినా హద్దురాళ్లను తొలగించి చదును చేయడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ భూముల రక్షణకు బాధ్యత వహించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఈ వ్యవహారాన్ని ఇప్పటికైనా తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలి

సంబంధిత రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి సర్వే నంబర్ 5లోని భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి హద్దులను నిర్ధారించి తిరిగి హద్దురాళ్లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆక్రమణకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ భూములే కబ్జాదారుల చేతుల్లోకి వెళ్తుంటే ప్రజా ఆస్తులకు రక్షణ ఎక్కడ? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రభుత్వ భూములను కాపాడుతారా? లేక ఆక్రమణదారులకు అవకాశం కల్పిస్తారా? అన్నది వేచి చూడాలి.

ఐఎల్‌పీఏ ఆరో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి





- రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలి
- నల్లకోట్లతో నీలి విప్లవం నినాదంతో బహుజన సమాజ చైతన్యానికి కృషి

వరంగల్, జోర్దార్ ప్రతినిధి:ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) తెలంగాణ ఆరో రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్రంలోని న్యాయవాదులకు ఐఎల్‌పీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. నవంబర్ 14న హనుమకొండ జిల్లా కేంద్రంలోని డి కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ఈ సదస్సుకు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.గురువారం వరంగల్ జిల్లా కోర్టు ఆవరణలో ఐఎల్‌పీఏ నాయకులు, న్యాయవాదులతో కలిసి సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ‘సమాజానికి తిరిగి ఇవ్వండి’ అనే పిలుపును లక్ష్యంగా చేసుకుని నల్లకోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐఎల్‌పీఏ పనిచేస్తోందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంతాల పునాదిగా బహుజన, అణగారిన, పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు బహుజన సమాజంలో చైతన్యం తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు.

రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామగ్రామానికి తీసుకెళ్లాలి

ఐఎల్‌పీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సదస్సు కో-కన్వీనర్ తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ సాంస్కృతిక విప్లవం విజయవంతం కాకుండా బహుజన సమాజ విముక్తి సాధ్యం కాదన్నారు. భారత రాజ్యాంగం కేవలం న్యాయవాదులకు ఉపయోగపడే గ్రంథం మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చే స్ఫూర్తిదాయక సాధనమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వ భావనలను గ్రామగ్రామానికి తీసుకెళ్లడమే ఐఎల్‌పీఏ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అణగారిన వర్గాల న్యాయవాదులకు, ప్రజలకు ఈ సంఘం మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు.

సదస్సుకు ప్రముఖుల హాజరు

ఐఎల్‌పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ బీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కమిషన్ కమిషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి హాజరవుతారని వెల్లడించారు. గౌరవ అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, ఎం.ఆర్. సునీతతో పాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

సామాజిక అంశాలపై మేధావుల ప్రసంగాలు

సదస్సులో పలు కీలక సామాజిక, రాజకీయ, న్యాయపరమైన అంశాలపై చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళా స్వేచ్ఛ అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఓట్ల తొలగింపు అంశంపై ప్రొఫెసర్ గుగులోతు వీరన్న నాయక్, సామాజిక న్యాయం--బహుజనుల ఐక్యతపై తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజాస్వామ్యంలో న్యాయమూర్తుల నియామకం--లోపాలు అనే అంశంపై ఐఎల్‌పీఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ ప్రసంగిస్తారని వివరించారు.

వీరితో పాటు ఐఎల్‌పీఏ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.జె. శాంసన్, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాసురాం నాయక్, రాష్ట్రీయ ముక్తి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ ఫహీమొద్దీన్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి. నరేందర్ తదితర ప్రముఖులు, మేధావులు పాల్గొంటారని తెలిపారు.

పెద్ద సంఖ్యలో పాల్గొన్న న్యాయవాదులు

ఈ విలేకరుల సమావేశంలో ఐఎల్‌పీఏ రాష్ట్ర కమిటీ సలహాదారు బండి మొగిలి, సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, జన్ను పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు విలాసాగరం సురేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గురిమిల్ల రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పులిగిల్ల భిక్షపతి, కార్యదర్శి చింత సాంబశివరావు, హనుమకొండ బార్ అధ్యక్షుడు పూసపెల్లి శ్రీనివాస్, కార్యదర్శి నాంసాని చంద్రశేఖర్, వరంగల్ బార్ అధ్యక్షుడు పెండ్యాల అనిల్, ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల రాజ్ కుమార్, ఐఎల్‌పీఏ జిల్లా నాయకులు జన్ను ప్రభాకర్, కలకోటి మహేందర్, అబ్దుల్ నఫి, కట్కూరి సూరయ్య, అఖిల్ పాషా, కృష్ణ, గట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

రామగుండం రైల్వే స్టేషన్ పార్కింగ్

కాంట్రాక్టర్ల దౌర్జన్యానికి అడ్డుకట్ట వేయాలి!

ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న పార్కింగ్ సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలి!

(రామగుండం జోర్దార్)రామగుండం రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ల సిబ్బంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి.కనీసం రైల్వే స్టేషన్‌లో టికెట్ తీసుకోవడానికి వెళ్లినా, తమ కుటుంబ సభ్యులను రైలు ఎక్కించడానికి లేదా రైలు దిగిన వారిని తీసుకెళ్లడానికి కొద్దిసేపు బైక్ నిలిపినా వెంటనే వచ్చి ద్విచక్ర వాహనాలకు గొలుసులతో తాళాలు వేస్తూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరు ఆందోళనకరం.

రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు కనీసం టికెట్ తీసుకునే స్వేచ్ఛ కూడా లేకుండా చేయడం ఎంతవరకు సమంజసం?

పార్కింగ్ ఫీజు వసూలు చేయడం ఒక బాధ్యత అయితే, ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యంగా వ్యవహరించడం మాత్రం ఎంతమాత్రం సమర్థనీయం కాదు.

ఈ నేపథ్యంలో రైల్వే అధికారులకు మా విజ్ఞప్తి:

1. రామగుండం రైల్వే స్టేషన్ పార్కింగ్ కాంట్రాక్టర్ సిబ్బంది వ్యవహారశైలిపై తక్షణ విచారణ చేపట్టాలి.

రోజూ అవకాడో, మామిడిపండ్లను తింటే గుండె పదిలం.. అధ్యయనంలో వెల్లడి



రోజూ ఒక అవకాడో, ఒక కప్పు మామిడి పండ్లను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు కలుగుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా మధుమేహానికి ముందు దశలో ఉన్న పెద్దలలో ఈ రెండు పండ్లను ఎనిమిది వారాల పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడడంతోపాటు, డయాస్టొలిక్ రక్తపోటు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు.

ఈ ప్రయోజనాలు పురుషుల్లో మరింత స్పష్టంగా కనిపించాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ మార్పులు శరీర బరువు పెరగకుండా, రోజువారీ కేలరీలను తీసుకోవడంలో పెద్దగా మార్పు లేకుండానే కనిపించాయి. అమెరికాలోని ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో ఒక మధ్యస్థ పరిమాణంలోని హాస్ అవకాడో, ఒక కప్పు తాజా మామిడి పండ్లను రోజూ తీసుకునేలా ఒక బృందానికి ఆహార ప్రణాళిక రూపొందించారు.

మరో బృందానికి సమాన కేలరీలు కలిగిన పిండి పదార్థాల ఆహారాన్ని అందించారు. ఈ పరిశోధన వివరాలు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

మెరుగుపడే రక్తనాళాల ఆరోగ్యం..

అవకాడో, మామిడి పండ్లను తీసుకున్నవారిలో రక్తనాళాలు రక్తప్రసరణకు అనుగుణంగా విస్తరించే సామర్థ్యం గణనీయంగా పెరిగింది. దీనిని అంచనా వేయడానికి రక్తప్రవాహ ఆధారిత వ్యాకోచ పరీక్షను నిర్వహించారు. రక్తనాళాల లోపలి పొర పనితీరును అంచనా వేసే ఈ పరీక్షలో అవకాడో, మామిడి తీసుకున్న బృందంలో ఫలితం 6.7 శాతానికి పెరగ్గా, పోలిక కోసం ఎంపిక చేసిన బృందంలో 4.6 శాతానికి తగ్గింది. పురుషుల్లో రక్తపోటు మార్పులు కూడా కనిపించాయి. పోలిక బృందంలోని పురుషుల్లో కేంద్ర రక్తపోటు సగటున 5 పాయింట్లు పెరగ్గా, ఈ రెండు పండ్లు తీసుకున్నవారిలో సుమారు 1.9 పాయింట్లు తగ్గింది. గుండె కొట్టుకునే మధ్యలో విశ్రాంతి తీసుకునే సమయంలో ధమనుల్లో ఉండే ఒత్తిడిని డయాస్టొలిక్ రక్తపోటు సూచిస్తుంది. ఇది అధికంగా ఉంటే గుండె, రక్తనాళాలపై అదనపు భారం పడుతుంది. ఈ పండ్లు తీసుకున్నవారిలో పీచు పదార్థాలు, విటమిన్ సి, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా అందాయి. మూత్రపిండాల పనితీరును అంచనా వేసే ఈజీఎఫ్ఆర్ సూచికలోనూ కొన్ని మెరుగుదలలు కనిపించాయి.

అయితే కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర, వాపు సంబంధిత సూచికల్లో గణనీయమైన మార్పులు కనిపించలేదు.

అనేక పోషకాలు.. కొలెస్ట్రాల్ దూరం..

మామిడి పండ్లలో పీచు పదార్థాలు, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు తోడ్పడడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, బరువు నిర్వహణ, గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. అవకాడోలో కూడా పీచు పదార్థాలు, అసంతృప్త కొవ్వులు, పొటాషియం ఉంటాయి. ఆహారంలో అనారోగ్యకరమైన కొవ్వులకు బదులుగా అవకాడోలోని అసంతృప్త కొవ్వులను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గేందుకు సహాయపడతాయి.

పొటాషియం రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ రెండు పండ్లను సలాడ్లు, పండ్ల పానీయాలు, ధాన్యాలతో తయారుచేసే వంటకాల్లో సులభంగా చేర్చుకోవచ్చు. మామిడి పండు తీపి రుచిని అందిస్తే, అవకాడో క్రీమ్ వంటి మెత్తని ఆకృతిని ఇస్తుంది. అయితే ఈ రెండు పండ్లను కలిపి తీసుకోవడం వల్ల విడివిడిగా తీసుకోవడంకంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ఈ అధ్యయనం నిరూపించలేదు. ఈ పరిశోధనలో 25 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న, మధుమేహానికి ముందు దశలో ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం కలిగిన 82 మంది పాల్గొన్నారు.

ఎనిమిది వారాల పాటు వారి ఆహారాన్ని నియంత్రిస్తూ పరిశీలించారు. రోజువారీ కేలరీల అవసరంలో 75 శాతానికి సరిపడే ఆహారాన్ని పరిశోధకులే అందించారు. మిగిలిన ఆహారాన్ని పాల్గొనేవారు తమకు నచ్చినట్లు తీసుకునే అవకాశం కల్పించారు.

ఆహారంలో మార్పులు ముఖ్యం..

ఈ అధ్యయనంలో నియంత్రిత ఆహార విధానం, సహజ పండ్ల వినియోగంపై దృష్టి పెట్టడం వంటి అంశాలు బలాలుగా ఉన్నాయి. అయితే పరిశోధన కేవలం ఎనిమిది వారాలపాటు మాత్రమే కొనసాగింది. కాబట్టి ఈ ప్రయోజనాలు నెలలు లేదా సంవత్సరాల పాటు కొనసాగుతాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియదు. అలాగే అధ్యయనంలో పాల్గొన్నవారు మధుమేహానికి ముందు దశలో ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం కలిగిన పెద్దలే కావడంతో, ఇతర ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారికి కూడా ఇదే ఫలితాలు వస్తాయని చెప్పలేం. గుండెపోటు, పక్షవాతం వంటి దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయా అనే విషయాన్ని కూడా ఈ పరిశోధన పరిశీలించలేదు. ఇందుకోసం మరింత ఎక్కువమందితో, ఎక్కువకాలం పాటు అధ్యయనాలు నిర్వహించాల్సి ఉంది. అయినప్పటికీ, ఆహారంలో చిన్న మార్పులు చేయడం ద్వారా బరువు తగ్గకుండానే రక్తనాళాల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని ఈ పరిశోధన సూచిస్తోంది. ఈ అధ్యయనానికి నేషనల్ మ్యాంగో బోర్డు, హాస్ అవకాడో బోర్డు నుంచి నిధులు అందాయి.

అయితే పరిశోధన రూపకల్పన లేదా ఫలితాలపై ఈ సంస్థలు ఎలాంటి పాత్ర పోషించలేదని పరిశోధకులు తెలిపారు

బడుల విలీనం.. విద్యా సంస్కరణా?

పేద పిల్లల చదువుకు గొడ్డలిపెట్టా!

ఒక గ్రామంలో పాఠశాల మూతపడటం అంటే కొన్ని గదులకు తాళాలు వేయడం మాత్రమే కాదు.. ఆ గ్రామ పేద పిల్లల భవిష్యత్తుకు అందుబాటులో ఉన్న ఒక అవకాశాన్ని మూసివేయడం! ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిన పాలకులు, పాఠశాలల సంఖ్యను తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నారన్న ఆందోళన తెలంగాణలో ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్) పేరుతో చేపడుతున్న విద్యా సంస్కరణలు నాణ్యమైన విద్యకు బాటలు వేస్తాయా? లేక గ్రామీణ పాఠశాలల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తాయా?

నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్య అందించాలన్న టీపీఎస్ నమూనా పైకి ఆకర్షణీయంగానే కనిపిస్తోంది. ఆధునిక భవనాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ తరగతులు, ప్రత్యేక ఉపాధ్యాయులతో సమగ్ర విద్య అందించాలన్న లక్ష్యం అభినందనీయం. అయితే ఈ క్రమంలో సమీపంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, జూనియర్ కళాశాలలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలన్న ప్రతిపాదన అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

బడుల సంఖ్య తగ్గించడం విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రత్యామ్నాయం కాదు

రాష్ట్రంలో సుమారు 26--27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల స్థాయికి కుదించే ఆలోచనపై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు, విద్యా కమిషన్ సిఫార్సులు, తాజాగా టీపీఎస్‌ల విస్తరణ చర్యలు ఆందోళనలకు కారణమవుతున్నాయి. 2027--28 విద్యాసంవత్సరం నుంచి కొత్త పాఠశాలలను ప్రారంభించాలన్న ప్రణాళిక నేపథ్యంలో సమీపంలోని నాలుగైదు పాఠశాలలు ఒకే క్యాంపస్‌లోకి చేరితే, చిన్న బడుల భవిష్యత్తు ఏమిటన్నది కీలక ప్రశ్న.

రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తొలి టీపీఎస్ ఏర్పాటు, ఇతర ప్రాంతాల్లో నిర్మాణ పనులు, కొత్త పాఠశాలల మంజూరు వంటి చర్యలు ఈ విధానం వేగాన్ని సూచిస్తున్నాయి. ఒక్కో టీపీఎస్ నిర్మాణానికి రూ.10--15 కోట్ల వరకు వ్యయం, భారీ విద్యార్థుల సామర్థ్యం, ఏడాదికి కోట్ల రూపాయల నిర్వహణ వ్యయం అవసరమవుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే నిర్మాణ వ్యయంతో పాటు ఉపాధ్యాయ నియామకాలు, బస్సులు, ఇంధనం, భద్రత, నిర్వహణకు నిరంతర నిధుల కేటాయింపు తప్పనిసరి. ప్రభుత్వం దీనిపై సమగ్ర ఆర్థిక ప్రణాళికను వెల్లడించాలి.



చిన్న బడి.. పేద పిల్లల పెద్ద భరోసా

గ్రామాల్లో 10--20 మంది విద్యార్థులతో నడిచే పాఠశాలలను తక్కువగా చూడటం సరికాదు. విద్యార్థుల సంఖ్య తగ్గడానికి వలసలు, పేదరికం, ఉపాధ్యాయుల కొరత, ప్రైవేటు పాఠశాలల ఆకర్షణ వంటి అనేక కారణాలున్నాయి. వాటిని పరిష్కరించకుండా బడులను విలీనం చేయడం సమస్యను మూలంతో పరిష్కరించినట్లుకాదు.

గ్రామంలోనే ప్రాథమిక విద్య అందుబాటులో ఉంటే చిన్నారులకు భద్రత, తల్లిదండ్రులకు భరోసా ఉంటుంది. ముఖ్యంగా బాలికలు, దివ్యాంగ విద్యార్థులు, వ్యవసాయ కూలీల పిల్లలకు స్థానిక పాఠశాలలు ఎంతో కీలకం. దూరంలోని క్యాంపస్‌కు వెళ్లాల్సి వస్తే రవాణా ఖర్చులు, ప్రయాణ సమయం, భద్రతా సమస్యలు ఎదురవుతాయి. చిన్నారులు కిలోమీటర్ల దూరం ప్రయాణించడం వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు. రవాణా సౌకర్యం లేకపోతే చదువు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదమూ ఉంది.

గురుకులాల ప్రత్యేకతకు ముప్పు తేవద్దు

మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు ప్రత్యేక లక్ష్యాలతో ఏర్పాటైన విద్యా సంస్థలు. బాలికల విద్య, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, వసతి విద్యకు ఇవి కీలక ఆధారాలు. వీటిని సాధారణ పాఠశాలలతో విలీనం చేసే క్రమంలో ప్రత్యేక ప్రవేశ విధానాలు, వసతి సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, భద్రత దెబ్బతినకూడదు. ఒకే క్యాంపస్‌లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు 1,500 మంది విద్యార్థులను నిర్వహించడం సాధారణ విషయం కాదు. ప్రత్యేక తరగతి గదులు, వేర్వేరు ఆటస్థలాలు, మరుగుదొడ్లు, పర్యవేక్షణ, ఉపాధ్యాయులు, పరిపాలనా వ్యవస్థ పటిష్టంగా ఉండాలి.

ఉపాధ్యాయుల కొరతకు పరిష్కారం బడుల మూసివేత కాదు

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి విముక్తి చేయడం, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం ద్వారా ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలి. తాగునీరు, మరుగుదొడ్లు, గ్రంథాలయాలు, కంప్యూటర్లు, ప్రయోగశాలలు, ఆటస్థలాలను అభివృద్ధి చేయాలి. విద్యార్థుల సంఖ్య పెరగాలంటే ముందుగా విద్యా నాణ్యత పెరగాలి. పాఠశాలలను కుదించడం ద్వారా కాదు.. బలోపేతం చేయడం ద్వారా ప్రభుత్వ విద్యను నిలబెట్టాలి.

విద్యా హక్కు చట్టం ప్రకారం 6--14 ఏళ్ల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ వల్ల ఈ హక్కు ఆచరణలో దెబ్బతినకూడదు. విలీనానికి ముందు గ్రామాల వారీగా విద్యార్థుల సంఖ్య, పాఠశాలల దూరం, రవాణా సౌకర్యాలు, ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించాలి.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించాలి. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా క్లస్టర్ విద్యా విధానాన్ని అమలు చేయవచ్చు. చిన్న పాఠశాలలను మూసివేయకుండా సమీప పాఠశాలలతో అనుసంధానించి, ప్రత్యేక ఉపాధ్యాయులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలను ఉమ్మడిగా వినియోగించుకోవచ్చు. విలీనం అనివార్యమైన చోట ఉచిత, సురక్షిత రవాణా కల్పించాలి. ముందుగా కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసి ఫలితాలను అంచనా వేయాలి.

బడులు మూసే తెలంగాణ కాదు.. బడులను బలోపేతం చేసే తెలంగాణ కావాలి

ప్రభుత్వ విద్య అనేది పేదలకు అందించే దాతృత్వం కాదు.. అది వారి హక్కు. టీపీఎస్‌లు నిర్మించండి. ఆధునిక విద్య అందించండి. అంతర్జాతీయ ప్రమాణాలు తీసుకురండి. కానీ గ్రామీణ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయకండి. ఒక గ్రామంలో బడి బతికితేనే ఆ గ్రామంలోని పేద పిల్లల కలలు బతుకుతాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా తీసుకునే ఏ నిర్ణయమైనా పునరాలోచనకు గురికావాలి. బడుల సంఖ్య తగ్గించడం సంస్కరణ కాదు.. పేద పిల్లల చదువు పెంచడమే అసలైన సంస్కరణ.



కాలగిరి శ్రీనివాసరెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్,
సెల్ 9010128884

బయటి ఆహారం తక్కువగా తినాలి లేదా పూర్తిగా మానేయాలి,ఎందుకో చెబుతున్న నిపుణులు

విమానాశ్రయాలు, వివాహ వేడుకలు, కార్యాలయ పార్టీలలో బయట ఆహారం తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యం. ఆహారాన్ని సరిగ్గా నిల్వ చేయకపోవడం, పరిశుభ్రత లోపించడం వల్ల ఆహారం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చికెన్, గుడ్డు, మయోనైజ్‌తో తయారుచేసిన శాండ్‌విచ్‌లను సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయకపోతే హానికరమైన బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఉంటుంది.

చల్లగా ఉంచాల్సిన ఆహార పదార్థాలను 4 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే తక్కువ ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి. త్వరగా పాడయ్యే ఆహారాన్ని గది ఉష్ణోగ్రత వద్ద రెండు గంటలకు మించి ఉంచకూడదు. ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉంటే ఒక గంటలోపు భద్రపరచాలి. అందువల్ల నమ్మకమైన విక్రేతల వద్ద తాజా ఆహారాన్ని కొనుగోలు చేయాలి. ప్రయాణంలో ఆహారాన్ని చల్లగా ఉంచేందుకు మంచు ముక్కలున్న ప్రత్యేక సంచులను ఉపయోగించాలి. వేయించిన చిరుతిళ్లు, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలను పరిమితం చేసి, నీరు లేదా చక్కెర కలపని పానీయాలను ఎంచుకోవాలి.

వేడుకల్లో బఫే ఆహారం తింటే..



వివాహ వేడుకల్లో బఫే ఆహారం తీసుకునేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎక్కువసేపు బయట ఉంచిన పాయసం, పుడ్డింగ్ వంటి పాల పదార్థాలు, తెలియని ప్రదేశాల నుంచి తెచ్చిన పచ్చి సలాడ్లు, ముందుగానే కోసి ఉంచిన పండ్లను తీసుకోకపోవడం మంచిది. శుభ్రంగా లేని పాత్రలు, గరిటెలు, పదేపదే చేతులతో తాకడం వల్ల ఆహారం కలుషితమవుతుంది. కలుషితమైన ఆహారం చూడడానికి లేదా వాసనకు సాధారణంగానే అనిపిస్తుంది. అందువల్ల బఫే వద్ద ముందుగా అన్ని వంటకాలను పరిశీలించి, ఇష్టమైన పదార్థాలతోపాటు కూరగాయలు, ప్రొటీన్లు ఉన్న ఆహారాన్ని ఎంచుకోవాలి.

కార్యాలయ పార్టీల్లో పకోడీలు, స్ప్రింగ్ రోల్స్, వేయించిన చికెన్ వంటి వాటిని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవాలి. సాసేజ్‌లు, సలామీ, ఉప్పు ఎక్కువగా ఉండే చిప్స్ సోడియం పరిమాణాన్ని పెంచుతాయి.

పెద్దలు రోజుకు 2,000 మిల్లీగ్రాముల కంటే తక్కువ సోడియం తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది.

చిరుతిళ్లను పరిమితంగా తీసుకుంటూ, రెండోసారి వడ్డించుకునే ముందు నిజంగా ఆకలిగా ఉందో లేదో ఆలోచించాలి

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

4వ వన్డే కోసం కొత్త ఓపెనింగ్ జోడీ.. ఏకంగా 6 మార్పులతో సరికొత్తగా భారత జట్టు..!'



న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటికే రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి 2-0 ఆధిక్యంలో నిలిచింది. మూడో వన్డే వర్షం కారణంగా రద్దు కావడంతో, సిరీస్‌ను కైవసం చేసుకోవడానికి భారత్‌కు మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఒక్కటి గెలిచినా సరిపోతుంది. ఈ నేపథ్యంలో, నవంబర్ 13న జరగనున్న నాలుగో వన్డే కోసం భారత జట్టులో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా పగ్గాలను స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ చేపట్టనున్నాడు.కెప్టెన్సీ మార్పు, కీలక ఆటగాళ్ల నిష్క్రమణ..ఈ సిరీస్‌లోని తొలి మూడు వన్డేలకు జట్టును నడిపించిన రెగ్యులర్ కెప్టెన్ శుభమన్ గిల్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించడం విశేషం. టీ20 జట్టుకు పూర్తి స్థాయి కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ వన్డే ఫార్మాట్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించడం ఇదే తొలిసారి. ఇది అతని కెరీర్‌లో ఒక ముఖ్యమైన ఘట్టం. మరోవైపు, న్యూజిలాం డ్‌తో నవంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్ సన్నాహాల కోసం కెప్టెన్ శుభమన్ గిల్, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్, పేసర్ అన్షుల్ కాంబోజ్ వన్డే జట్టును వీడి వెల్లింగ్టన్‌కు బయలుదేరారు. దీంతో ఈ ముగ్గురు కీలక ఆటగాళ్లు చివరి రెండు వన్డేలు ఆడడం లేదు.ముంబై ఇండియన్స్ నుంచి నలుగురు ఔట్.. లిస్టులో ఎవరున్నారంటే..?కొత్త ఆటగాళ్లు, తుది జట్టులో మార్పులు..గిల్, రాహుల్, కాంబోజ్ స్థానాలను భర్తీ చేయడానికి తిలక్ వర్మ, యశ్ ఠాకూర్, కుషాగ్రా భారత వన్డే జట్టులోకి ఎంపికయ్యారు. నాలుగో వన్డేకు తుది జట్టులో వీరిలో ఎవరు చోటు దక్కించుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అంచనా ప్రకారం, తుది జట్టులో పలు మార్పులు ఉండనున్నాయి. అంచనా ప్రకారం తుది జట్టు, కీలక మార్పులు:ఓపెనర్లు: రోహిత్ శర్మకు జోడిగా శుభమన్ గిల్ స్థానంలో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది.బ్యాటింగ్ ఆర్డర్: ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ, ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండనున్నారు.మధ్య వరస: కేఎల్ రాహుల్ స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌కు చేసుకునే అవకాశం ఉంది. సిరాజ్ ఎంపిక కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, ఆక్యూబ్ నబి, గునూర్ బార్ కూడా తుది జట్టులో భాగం కావచ్చు.

దేశవ్యాప్తంగా మళ్లీ పెరిగిన పాల ధరలు.



సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మరో షాక్ తగిలింది. నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ మరో పిడుగు పడింది. పాల ధరలు కూడా దేశవ్యాప్తంగా మరోసారి పెరిగాయి. ప్రముఖ డెయిరీ సంస్థ మదర్ డెయిరీ, అమూల్ పాల ధరలను మరోసారి పెంచుతున్నట్లు ప్రకటన చేశాయి. ప్రతీ ఇంట్లో రోజూ పాలు తప్పనిసరిగా ఉపయోగిస్తుంటారు. ఇప్పుడు ధరలు పెరగడం వల్ల పాల వినియోగదారులకు భారీ షాక్ తగిలినట్లయింది.పాల ధరలను అమాంతం పెంచుతూ అమూల్, మదర్ డెయిరీ సంస్థలు ఇవాళ కీలక నిర్ణయం తీసున్నాయి. పెరిగిన కొత్త ధరలు నవంబర్ 12వ తేదీ నుంచే అమల్లోకి రానున్నాయి. దీంతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడనుంది. మదర్ డెయిరీ లీటర్ పాలపై రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు ధరలను పెంచినట్లు ప్రకటించింది.

పాల ధరలను అమాంతం పెంచుతూ అమూల్, మదర్ డెయిరీ సంస్థలు ఇవాళ కీలక నిర్ణయం తీసున్నాయి. పెరిగిన కొత్త ధరలు నవంబర్ 12వ తేదీ నుంచే అమల్లోకి రానున్నాయి. దీంతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడనుంది. మదర్ డెయిరీ లీటర్ పాలపై రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు ధరలను పెంచినట్లు ప్రకటించింది.

ఈ తాజా పెంపుతో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్ ధర రూ.72 నుండి రూ.76కు చేరుకుంది. ఆవు పాలపై మూడు రూపాయలు పెరగడంతో లీటర్ ధర రూ.65కి చేరుకుంది. ఇక టోన్డ్, డబుల్ టోన్డ్ పాలపై రెండు రూపాయల చొప్పున ధర పెరిగింది. ఈ ఏడాదిలో మదర్ డెయిరీ పాల ధరలను పెంచడం ఇది రెండోసారిగా చెప్పవచ్చు.ఈ తాజా పెంపుతో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్ ధర రూ.72 నుండి రూ.76కు చేరుకుంది. ఆవు పాలపై మూడు రూపాయలు పెరగడంతో లీటర్ ధర రూ.65కి చేరుకుంది. ఇక టోన్డ్, డబుల్ టోన్డ్ పాలపై రెండు రూపాయల చొప్పున ధర పెరిగింది. ఈ ఏడాదిలో మదర్ డెయిరీ పాల ధరలను పెంచడం ఇది రెండోసారిగా చెప్పవచ్చు.ఈ తాజా పెంపుతో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్ ధర రూ.72 నుండి రూ.76కు చేరుకుంది. ఆవు పాలపై మూడు రూపాయలు పెరగడంతో లీటర్ ధర రూ.65కి చేరుకుంది. ఇక టోన్డ్ మిల్క్‌పై రూ. 2, ఫుల్ క్రీమ్ మిల్క్‌పై రూ. 4 పెంచింది అమూల్ సంస్థ. రేపటి నుంచి వీటిని అమల్లోకి తీసుకురానుందని ప్రకటించింది. పశుగ్రాసం ధరలు, ప్యాకేజింగ్, ఫ్యూయెల్ చార్జీలు పెరగడమే ధరల పెంపునకు కారణమని ప్రకటన జారీ చేసింది.అటు అమూల్ సంస్థ కూడా మరోసారి పాల ధరలను పెంచింది. లీటర్ పాలపై రూ.2 నుంచి రూ.4 వరకు పెంచింది. టోన్డ్ మిల్క్‌పై రూ. 2, ఫుల్ క్రీమ్ మిల్క్‌పై రూ. 4 పెంచింది అమూల్ సంస్థ. రేపటి నుంచి వీటిని అమల్లోకి తీసుకురానుందని ప్రకటించింది. పశుగ్రాసం ధరలు, ప్యాకేజింగ్, ఫ్యూయెల్ చార్జీలు పెరగడమే ధరల పెంపునకు కారణమని ప్రకటన జారీ చేసింది.

పాడి రైతుల వద్ద పాల సేకరణ ఖర్చులు భారీగా పెరగడం వల్లే ధరలు పెంచాల్సి వచ్చిందని తెలిపింది. పాల ధరల పెంపుతో కేవలం పాల ప్యాకెట్ల ఖర్చు మాత్రమే కాకుండా పెరుగు, నెయ్యి, స్వీట్లు, టీ, కాఫీల ధరలు కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మదర్ డెయిరీ, అమూల్ బాటలోనే ఇతర

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు

క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.

50 కోట్లకు పెరిగే అవకాశం

ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే 2028 సీజన్‌కు ముందు జరిగే మెగా వేలంలో జట్లు తమ ఆటగాళ్ల బృందాన్ని కొత్తగా నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ మెగా వేలం 2027 డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్నారు.

నవంబర్ 17 వరకు రిటెన్షన్ జాబితా గడువు

ఐపీఎల్ 2027 మినీ వేలానికి సంబంధించి ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ గడువును రెండు రోజులు పొడిగించింది. తొలుత నవంబర్ 15గా నిర్ణయించిన చివరి తేదీని నవంబర్ 17కు మార్చింది. ఇక ఆటగాళ్ల వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది.

రూ.1 లక్షను రూ.6.5 లక్షలు చేసిన షేర్.. 2026లో ఏకంగా 500 శాతానికిపైగా రాబడి!



: స్టాక్ మార్కెట్‌లో కొన్ని షేర్లు ఇన్వెస్టర్లకు ఊహించని స్థాయిలో లాభాలను అందిస్తుంటాయి. అలాంటి షేర్లలో ఒకటిగా ప్రస్తుతం రాజ్వి లాజిట్రేడ్ లిమిటెడ్ (ూుయిజఱ ూశీస్త్రశ్రీతీఖిఎవ కీూఎ) నిలిచింది. ఈ కంపెనీ షేర్లు 2026లో భారీగా పెరిగి మల్టీబ్యాగర్ స్టాక్‌గా వార్తల్లో నిలిచాయి. ఏడాది ప్రారంభంలో ఈ షేర్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి కొనసాగించిన వారికి కొన్ని నెలల్లోనే ఆ పెట్టుబడి విలువ రూ.6 లక్షలకు పైగా చేరినట్లు నివేదికలు వెల్లడించాయి.

రూ.13 నుంచి రూ.83కు పెరిగిన షేర్ ధర:

2026 ప్రారంభంలో రాజ్వి లాజిట్రేడ్ షేర్ ధర సుమారు రూ.13 స్థాయిలో ఉండేది. నవంబర్ 9, 2026 నాటికి ఈ షేర్ ధర రూ.82.92 నుంచి రూ.83 స్థాయికి చేరింది. ఈ పెరుగుదలతో ఏడాది ప్రారంభం నుంచి సుమారు 535--566 శాతం వరకు రాబడిని అందించినట్లు వేర్వేరు మార్కెట్ నివేదికలు పేర్కొన్నాయి.రూ.1 లక్ష పెట్టుబడి రూ.6.35 లక్షలుగా

ఈ షేర్‌లో ఏడాది ప్రారంభంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ వద్ద అప్పట్లో సుమారు 7,657 షేర్లు ఉండేవి (రూ.13.06 ధరను పరిగణనలోకి తీసుకుంటే). నవంబర్ 9 నాటి రూ.82.92 ధర ప్రకారం వాటి విలువ సుమారు రూ.6.35 లక్షలకు చేరేది. అంటే పెట్టిన పెట్టుబడిపై సుమారు రూ.5.35 లక్షల లాభం వచ్చినట్లు లెక్క. అయితే ఇది గత ధరల ఆధారంగా వేసిన అంచనా మాత్రమే. బ్రోకరేజ్ ఛార్జీలు, పన్నులు, కొనుగోలు-అమ్మకం ధరల వ్యత్యాసం ఇందులో లెక్కించలేదు.

అసలు ఏం చేస్తుంది ఈ కంపెనీ?

రాజ్వి లాజిట్రేడ్ ఒక లిస్టెడ్ లాజిస్టిక్స్ కంపెనీ. రవాణా, షిప్పింగ్, కార్గో హ్యాండ్లింగ్, వేర్‌హౌసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, ఆఫ్‌షోర్ లాజిస్టిక్స్ వంటి సేవలతో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని గాంధీధామ్ కేంద్రంగా కంపెనీకి కార్యకలాపాలు ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

కంపెనీ ఆర్థిక ఫలితాల్లోనూ వృద్ధి

2026 సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 36 శాతం పెరిగినట్లు. నికర లాభం రూ.13.26 లక్షల నుంచి రూ.53.91 లక్షలకు చేరినట్లు నివేదికలు చెబుతున్నాయి. అలాగే కంపెనీ అప్పులు లేదా బాధ్యతలు మార్చి నెలలోని రూ.15.69 కోట్ల నుంచి సెప్టెంబర్ చివరి నాటికి రూ.9.50 కోట్లకు తగ్గినట్లు తెలిపింది.


ఐపీఎల్‌లోకి మరో 2 కొత్త జట్లు..? బీసీసీఐ మాస్టర్ ప్లాన్ ఇదే..!



ఐపీఎల్ అభిమానులకు ఒక ఆసక్తికరమైన వార్త..! ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మరో రెండు కొత్త జట్లు చేరబోతున్నాయా? ఇప్పటికే పది జట్లతో జరుగుతున్న ఈ మెగా టోర్నీని 12 జట్లకు విస్తరించాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా పుణె, వడోదర నగరాలు కొత్త జట్లకు కేంద్రాలుగా మారే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఒక్కో కొత్త జట్టు విలువ వెయ్యి కోట్ల రూపాయలు కాదు.. ఏకంగా వేల కోట్ల రూపాయలకు చేరవచ్చని అంచనా! అసలు బీసీసీఐ ప్రణాళిక ఏంటి? తెలుసుకుందాం.ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విలువైన టీ20 లీగ్‌లలో ఒకటి. ఈ టోర్నీకి ఉన్న ఆదరణ, వ్యాపార అవకాశాలను దృష్టిలో పెట్టుకుని మరో రెండు జట్లను చేర్చే అంశంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) ప్రాథమిక చర్చలు ప్రారంభించినట్లు మింట్ కథనం వెల్లడించింది.ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే 2028 సీజన్ నుంచి కొత్త జట్లు బరిలోకి దిగే అవకాశం ఉంది. ముఖ్యంగా తదుపరి మీడియా హక్కుల కాలం 2028 నుంచి 2032 వరకు ఉండటంతో, అదే సమయంలో లీగ్‌ను విస్తరించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కొత్త జట్ల కోసం పరిశీలనలో ఉన్న నగరాల్లో పుణె, వడోదర ముందంజలో ఉన్నట్లు సమాచారం.ముంబై ఇండియన్స్ నుంచి ఔట్.. లిస్టులో ఎవరున్నారంటే..?

ఎక్కువమంది చదివినది: ఎఱఽవశీ: 3.2 ఓవర్లలో 7 పరుగులు.. హ్యాట్రిక్‌తోపాటు 6 వికెట్లు.. టీమిండియా బౌలర్ నయా రికార్డ్ గుర్తుందా..?వడోదర గుజరాత్‌లోని ప్రముఖ క్రికెట్ కేంద్రం. అహ్మదాబాద్‌కు కూడా ఈ నగరం దగ్గరగా ఉంటుంది. ఇప్పటికే గుజరాత్ టైటాన్స్ అహ్మదాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. దీంతో వడోదరకు కొత్త జట్టు వస్తే గుజరాత్‌లో క్రికెట్ పోటీ మరింత ఆసక్తికరంగా మారవచ్చు.ఇక పుణెకు ఐపీఎల్‌తో పాత అనుబంధం ఉంది. గతంలో పుణె వారియర్స్ ఇండియా, రైజింగ్ పుణె సూపర్‌జెయింట్ జట్లు ఈ నగరానికి ప్రాతినిధ్యం వహించాయి. ఇప్పుడు మళ్లీ పుణెకు కొత్త జట్టు వచ్చే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.మింట్ కథనం ప్రకారం ఒక్కో కొత్త జట్టు విలువ ఒక బిలియన్ డాలర్లకు మించి ఉండవచ్చని అంచనా. అంటే భారత కరెన్సీలో సుమారు 9 వేల కోట్ల రూపాయలకు పైగా ఉండే అవకాశం ఉంది.కొన్ని అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు, పశ్చిమ ఆసియా పెట్టుబడి నిధులు, భారతీయ వ్యాపార సంస్థలు ఈ అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు కథనం పేర్కొంది. అయితే ఇవన్నీ ప్రాథమిక చర్చల దశలో ఉన్న అంశాలే. కొత్త జట్ల యజమానులు ఎవరు? ఎప్పుడు అధికారిక ప్రకటన వస్తుంది? అనే విషయాలపై ఇంకా స్పష్టత లేదు.ఇటీవలే రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల యాజమాన్యాల్లో భారీ పెట్టుబడులు జరిగాయి. ఈ పరిణామాలు ఐపీఎల్ జట్ల వ్యాపార విలువ ఎంతగా పెరుగుతోందో తెలియజేస్తున్నాయి.

రైల్వే టికెట్ల ధరలు తగ్గింపు.. ఏకంగా రూ.75 డౌన్.. ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్..




ప్రయాణికులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. కొన్ని రైళ్లల్లో టికెట్ ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించింది. 2027 జనవరి 1 నుంచి ఈ తగ్గింపు అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. క్లాస్‌ను బట్టి ఒక్కో టికెట్‌పై రూ.15 నుంచి రూ.75 వరకు తగ్గవచ్చు. దేశవ్యాప్తంగా ఏకంగా 40కిపైగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. వేగం అందుకోనందున జనవరి 1 నుంచి ఈ రైళ్లకు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ హోదా తప్పించి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు టికెట్ ధరలు వేర్వేరుగా ఉంటాయి. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని టికెట్ ధరలే వీటికి వర్తించనున్నాయి. దాదాపు 47 రైళ్లల్లో టికెట్ ఛార్జీలు తగ్గనున్నాయి.గంటకు 55 కిలోమీటరల్ వేగం అందుకోవడంలో వైఫల్యం చెందినందుకు దేశంలోని 47 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 1 నుంచి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగానే పరిగణించనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. సూపర్ ఫాస్ట్ హోదాను తొలగించి సాధారణ ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడపనుంది. దీంతో వీటిల్లో టికెట్ల ధరలు తగ్గుతుండటం సామాన్య ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. అలాగే ఈ రైళ్ల నెంబర్లు, సర్ ఛార్జ్ మారనుండగా.. టైమ్ షెడ్యూల్ ఎప్పటిలాగే ఉంటుంది. రైల్వే నిబంధనల ప్రకారం సూపర్ ఫాస్ట్ ట్రైన్ రెండు దిశల్లోనూ కనీసం గంటకు 55 కిలోమీటర్ల వేగంతో వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేశాఖ పరిశీలనలో ఈ రైళ్లు వేగాన్ని అందుకోలేకపోయినట్లు తేలింది. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌లుగా వాటిని మార్చనున్నారు. సెంట్రల్ రైల్వే పరిధిలో జూమీ-పూణే ప్రగతి, ఝా-అయోధ్య కంటోన్మెంట్ తులసితో సహా 18 సర్వీసులు ఉన్నాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సప్త క్రాంతితో సహా 20 సర్వీసులు ఉన్నాయి. తానక్‌పూర్-ఢిల్లీ, డెహ్రాడూన్-కాశ్‌గోదమ్‌తో సహా మరో ఎనిమిది ఉత్తరాఖండ్ మార్గాలు ఉండగా.. గోవా ఎక్స్‌ప్రెస్ కూడా జాబితాలో ఉంది.

ఛార్జీలు ఎంత తగ్గుతాయంటే..?

ఈ రైళ్లల్లో జనవరి 1 నుంచి సెకండ్ క్లాస్ టికెట్ల ధర రూ.15, స్లీపర్ క్లాస్ ఛార్జీ రూ.30, ఏసీ చైర్ కార్, థర్డ్ టైర్, సెకండ్ టైర్ టికెట్ ధర రూ.45, ఏసీ ఫస్ట్ క్లాస్ టికెట్ల ధర రూ.75

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



రామాయణ' సినిమాకు మహేష్ బాబు తనయుడి

సూపర్ స్టార్ మహేష్ బాబు తనయుడు గౌతమ్ ఘట్టమనేని త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే ఈ స్టార్ కిడ్ సినిమాల్లోకి రాక ముందే బాగా హైలెట్ అవుతున్నాడు. ముఖ్యంగా ఈ మధ్యన సినిమాలకు రేటింగ్ లు, రివ్యూలు అంటూ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు గౌతమ్. ఇటీవల నాని నటించిన 'ది ప్యారడైజ్' చిత్రానికి షాకింగ్ రివ్యూ అండ్ రేటింగ్ ఇచ్చి వార్తల్లో నిలిచిన గౌతమ్ తాజాగా రామాయణ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు. కాగా ఇప్పటివరకు చాలా సినిమాలు చాలా తక్కువ రేటింగ్ ఇచ్చిన గౌతమ్ 'రామాయణ' సినిమాకు 4.5 రేటింగ్ ఇవ్వడం విశేషం. ఈ సినిమా తనను ఎంతో ఆశ్చర్యపరిచిందంటూ ప్రశంసలు కురిపించాడు గౌతమ్. 'రామాయణ' సినిమా చూశాక నా మనసు పూర్తిగా కరిగిపోయింది, మాటలు రావడం లేదు. ఇందులో సీజీఐ, స్క్రిప్ట్, డైరెక్షన్, నటన అన్నీ అత్యద్భుతంగా ఉన్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ ఎప్పటిలాగే అద్భుతమైన నటన కనబరిచారు. కానీ రావణాసురుడి పాత్రలో యష్ నటన మాత్రం నన్ను విపరీతంగా ఆకట్టుకుంది. ఆయన నటన అసాధారణం, అద్భుతం అంతే! ప్రతి ఒక్కరూ కచ్చితంగా చూడాల్సిన సినిమా ఇది. భారతీయ సినిమా సత్తా ఏంటో చాటిచెప్పే ఒక నిజమైన నిదర్శనం ఈ రామాయణం చిత్రం' అని తన రివ్యూలో కొనియాడారు గౌతమ్. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది.ఖురాన్, బైబిల్‌ను మార్చే ధైర్యం ఉందా? శక్తిమాన్ తీవ్ర ఆగ్రహంకాగా నితేష్ తివారీ తెరకెక్కించిన రామాయణ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా నటించాడు. అలాగే సీతాదేవిగా సాయి పల్లవి యాక్ట్ చేసింది. ఇక రావణాసుడి పాత్రలో యష్ అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. వీరితో పాటు సన్నీ డియోల్, శోభన, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, హరీశ్ ఉత్తమన్, ఫైసల్ మాలిక్, వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, ముకేశ్ తివారి, అనుపమ్ ఇక రావణాసుడి పాత్రలో యష్ అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. వీరితో పాటుఖేర్, సౌరబ్ సచ్‌దేవ్, రవి దూబే, ఆదినాథ్ కొఠారే, నితీశ్ శర్మ తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. నమిత్ మల్హోత్రాకు చెందిన 'ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్', యష్‌కు చెందిన 'మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్', 'డీఎన్ఈజీ' సంస్థలు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. ఫేమస్ మ్యూజిక్ కంపోజర్స్ హన్స్ జిమ్మర్, ఏ ఆర్ రెహమాన్ సంయుక్తంగా ఈ సినిమాకు స్వరాలను సమకూర్చారు.



ఓటీటీలోకి వచ్చేసిన 'జైలర్ 2'.. తెలుగుతో సహా 5 భాషల్లో రజనీకాంత్ రూ.830 కోట్ల సినిమా స్ట్రీమింగ్

కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్- దర్శకుడు నెల్సన్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ సినిమా 'జైలర్ 2'. గతంలో వచ్చిన 'జైలర్' సినిమాకు ఇది సీక్వెల్. దసరా కానుకగా అక్టోబర్ 15న థియేటర్లలో విడుదలైన 'జైలర్ 2' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కనీవిని ఎరుగని కలెక్షన్లు సాధించి బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టేసింది. రజనీకాంత్ కెరీర్ లోనే కాదు కోలీవుడ్ సినిమా ఇండస్ట్రీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా జైలర్ 2 రికార్డుల కెక్కింది. ఇప్పటివరకు ఈ సినిమాకు సుమారు రూ. 830 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రజనీకాంత్ స్టైల్, స్వాగ్, యాక్షన్ సీకట?్వన్స్, నెల్సన్ డైరెక్షన్ అన్నిటికీ మించి అనిరుధ్ బీజీఎమ్ జైలర్ 2 సినిమాను ఇండస్ట్రీ హిట్ గా నిలిపాయి. కాగా తమిళనాడులో ఇప్పటికీ చాలా చోట్ల జైలర్ 2 సినిమా థియేటర్లలో ఆడుతోంది. బుధవారం (నవంబర్ 11) ఈ సినిమాకు బుక్ మై షోలో 7 వేలకు పైగా టికెట్లు బుక్ అవ్వడం విశేషం. అయితే ఇంతలోనే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. నవంబర్ 12 నుంచే రజనీ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొస్తామని ఇదివరకే అధికారికంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే గురువారం అర్ధరాత్రి నుంచే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ సినిమా పాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కు అందుబాటులో వచ్చేసింది.విద్యాబాలన్ మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడు, యోగిబాబు, మిర్నా మేనన్, రిత్విక్, మేఘనా రాజ్.. ఇలా ఎంతో మంది స్టార్స్ వివిధ పాత్రలు పోషించారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం సమకూర్చారు.

కొత్త ఇంట్లోకి అడుగు పెట్టిన యాంకర్ శ్రీముఖి



స్టార్ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, వాక్చాతుర్యంతో అందరినీ ఇట్టే కట్టిపడేస్తోందీ బుల్లితెర రాములమ్మ. ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై ఉన్న టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం ఈ అందాల యాంకరమ్మ టీవీ షోస్ తో పాటు సినిమా ఈవెంట్లకు కూడా హోస్ట్ గా వ్యవహరిస్తోంది. అలాగే అప్పుడప్పుడు సినిమాల్లోనూ మెరుస్తోంది. వీటితో పాటు అదనంగా పలు వ్యాపారాలను కూడా ప్రారంభించిందీ స్టార్ యాంకర్. ఇక సోషల్ మీడియాలోనూ భారీగా ఆదాయం ఆర్జిస్తోందీ అందాల యాంకరమ్మ. మొత్తానికి ప్రొఫెషనల్ కెరీర్ పరంగా నిత్యం బిజీ బిజీగా ఉంటోంది శ్రీముఖి. ఇదే క్రమంలో ఆస్తులు కూడా భారీగానే కూడబెట్టిందని సమాచారం. ఇప్పటికే హైదరాబాదులో ఆమెకు సుమారు మూడు లగ్జరీ ఇళ్లు ఉన్నాయని తెలుస్తోంది. తాజాగా దీపావళి పండగను పురస్కరించుకుని శ్రీముఖి మరో ఖరీదైన లగ్జరీ ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ కొత్త ఇంటి గృహప్రవేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన పలువురు సినీ ప్రముఖులు, సినీ అభిమానులు శ్రీముఖికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఖురాన్, బైబిల్‌ను మార్చే ధైర్యం ఉందా? శక్తిమాన్ తీవ్ర ఆగ్రహందీపావళి పండుగ సందర్భంగా శ్రీముఖి ప్రత్యేకంగా లక్ష్మీదేవి పూజలు చేసి తమ కొత్త ఇంట్లోకి అడుగు పెట్టారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా శ్రీముఖి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆమె వెంట తల్లిదండ్రులు కూడా ఉన్నారు. కాగా శ్రీముఖి తన ఇంటిని అద్భుతమైన ఇంటీరియర్ డిజైన్ తో తన అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దుకున్నారని తెలుస్తోంది. కాగా విశాలమైన స్థలంలో విస్తరించి ఉన్న ఈ ఇంటి కోసం శ్రీముఖి బాగానే ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. కాగా శ్రీముఖి ఇప్పుడు టాప్ మోస్ట్ యాంకర్. ఒక్కో ఎపిసోడ్ కోసం సుమారు 2.5 లక్షల వరకు రెమ్యూనరేషన్ అందుకుంటోంది. బుల్లితెర కార్యక్రమాలతో మాత్రమే కాకుండా బిజినెస్ వ్యవహారాలు అలాగే సోషల్ మీడియా ద్వారా కూడా శ్రీముఖి భారీగా సంపాదిస్తోంది. ఇలా ప్రతి నెల లక్షల్లోనే సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారీగా ఆస్తులను కూడబెడుతోంది.



పెళ్లి చేసుకున్న అనిరుధ్- కావ్యా మారన్.

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్ ఓ ఇంటివాడయ్యాడు. ఎస్ఆర్‌హెచ్ కో ఓనర్ కావ్య మారన్ తో కలిసి కొత్త జీవితం ప్రారంభించాడు. బుధవారం (నవంబర్ 11) గ్రీస్ వేదికగా వీరి వివాహం అట్టహాసంగా జరిగింది. ఇరు కుటుంబ సభ్యులతో పాటు తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్, సూపర్ స్టార్ రజనీకాంత్ తదితరులు ఈ గ్రాండ్ వెడ్డింగ్ కు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. కాగా పెళ్లి వేడుక అనంతరం స్వయంగా అనిరుధ్ పెళ్లి ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. వధువు కావ్యతో కలిసున్న ఫొటోను షేర్ చేస్తూ మై వన్స్ ఇన్ లైఫ్ టైమ్.. ఫర్ ఏ లైఫ్ టైమ్' అంటూ క్రేజీ క్యాప్షన్ ఇచ్చాడు అనిరుధ్. తన పోస్ట్ కు లవ్ ఎమోజీ కూడా జత చేశాడు. ప్రస్తుతం కావ్య- అనిరుధ్ ల పెళ్లి ఫొటోస్ సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు కొత్త దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.కాగా గ్రీస్‌లో బీచ్ వెడ్డింగ్‌లు ఎలాగైతే ఘనంగా జరుపుకుంటారో, అదే విధంగా అనిరుధ్, కావ్య మారన్‌ల వివాహం కూడా చాలా వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకలో అనిరుధ్ సంప్రదాయ ఐవరీ లుక్‌లో మెరిశాడు. మ్యాచింగ్ కుర్తా-వేష్టీపై చక్కటి ఎంబ్రాయిడరీ ఉన్న లాంగ్ జాకెట్ ధరించి క్లాసిక్‌గా కనిపించాడు. కావ్య బ్లష్-పింక్ లెహెంగాలో మెరిసిపోయింది. సీక్విన్ వర్క్, సున్నితమైన ఎంబ్రాయిడరీతో ఉన్న లెహెంగా, మ్యాచింగ్ బ్లౌజ్, స్టేట్‌మెంట్ చోకర్, చెవికమ్మలతో ఆమె లుక్ అందరినీ ఆకట్టుకుంది. కో-ఆర్డినేటెడ్ పాస్టెల్ దుస్తుల్లో ఈ జంట ఎంతో ఎలిగెంట్‌గా కనిపించింది.ఈ వివాహానికి కలానిధి మారన్ , అనిరుధ్ కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు. అలాగే రజనీకాంత్, లతా రజనీకాంత్, ఎం.కె. స్టాలిన్, దుర్గా స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్, ఐశ్వర్య రజనీకాంత్, సౌందర్య రజనీకాంత్ సహా పలువురు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు ఈ వివాహానికి హాజరయ్యారు. ఇక వివాహం తర్వాత నవంబర్ 21న చెన్నైలో ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ విందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తో సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారని సమాచారం. అలాగే టాలీవుడ్, బాలీవుడ్ నుంచి కూడా పలువురు తారలు వెళ్లనున్నట్లు సమాచారం.



కమల్‌హాసన్ కొత్త సినిమాకు వివాదాల సెగ.. 'సండియర్' పేరుపై రచ్చ!

సండియర్... ఈఒక్క పదం చుట్టూ రాజకీయంగా, సామాజికంగా పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది తమిళనాట. నవంబర్ 7న తన పుట్టినరోజు సందర్భంగా కమల్‌హాసన్ కొత్త సినిమా టైటిల్‌ను ప్రకటించాడు. సండియర్ పేరు వినపడగానే కొన్ని పార్టీలు నొసలు ముడివేశాయి.. మరికొందరు రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లి అప్పట్లో జరిగిన వివాదాన్ని గుర్తు చేసుకున్నారు. మరికొందరు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు. ఇంకొందరు కమల్‌హాసన్‌పై విమర్శలబాణాలు ఎక్కుపెట్టారు. పాత గాయాలను మళ్లీ కెలికేలా టైటిల్ ఉందంటూ తమిళనాడులోని పుదియ తమిళగం అనే పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. సినిమా పేరు మార్చకపోతే దక్షిణ తమిళనాడులో ఉద్రిక్తతలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది.అంతేకాదు సినిమా టీజర్ కూడా హింసను ప్రేరేపించేలా డిజైన్ చేశారని, ప్రతీకారం రక్తపాతంతోనే తీరుతుంది..అంటూ రెచ్చగొట్టే డైలాగ్స్ ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కచ్చితంగా సామాజికంగా విద్వేషాలను రెచ్చగొట్టే సినిమానే అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

సండియర్ టైటిల్ వివాదం..ఇప్పుడే కొత్తగా పుట్టింది కాదు. చాలా ఓల్డ్‌ది. 2003లోనే కమల్‌హాసన్ 'సండియర్' పేరుతో సినిమా చేయాలనుకున్నాడు. అప్పట్లోనే పుదియ తమిళగం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పదం ఆధిపత్య సామాజికవర్గాలను గొప్పగా చూపించడమే కాకుండా, దక్షిణ తమిళనాడులో కత్తుల సంస్కృతిని పెంచే ప్రమాదం ఉందని ఆరోపించింది. ఈవివాదంతో అప్పట్లో సండియర్ షూటింగ్ ఆగిపోయింది. కమల్‌హాసన్ అప్పటి ముఖ్యమంత్రి జయలలితను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు. టైటిల్ మార్చాలని ప్రభుత్వంవైపు నుంచి కూడా ఒత్తిడి వచ్చింది. చివరకు వెనక్కి తగ్గి సినిమా పేరును విరుమాండి'గా మార్చి రిలీజ్ చేశారు కమల్‌హాసన్. అలా అప్పట్లో ముగిసిన వివాదం.. మళ్లీ ఇప్పుడు అదే టైటిల్‌తో కొత్త సినిమా ప్రకటన రావడంతో మళ్లీ తిరిగి మొదలైంది.

'సండియర్' అంటే మొండితనం, దూకుడు, ఆధిపత్య ధోరణి కలిగిన వ్యక్తి, రౌడీ అనే అర్థాలు వస్తాయి. అయితే దక్షిణ తమిళనాడులో ఈ పదానికి ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ నేపథ్యం ఉందని పుదియ తమిళగం పార్టీ చెబుతోంది."2003లో సండియర్ పేరుతోనే కమల్‌హాసన్ సినిమా తీసేందుకు ప్రయత్నించి వెనక్కి తగ్గారు. ఇప్పుడు అదే పేరుతో, చేతిలో కత్తి.. రక్తం కారుతున్న దృశ్యాలతో పాటు.. ప్రతీకారానికి ప్రతీకారమే సమాధానం అంటూ ప్రచార చిత్రాలను విడుదలే చేశారు. ఇది దక్షిణ తమిళనాడులో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంది. మామూలుగా నటుడిగా సినిమా తీస్తే సరే. ఆయన ఇప్పుడు ఒక ప్రజాప్రతినిధి, ఒక రాజ్యసభ ఎంపీ. అలాంటి వ్యక్తి ఇలాంటి సినిమాలు తీయకూడదు" అని పుదియ తమిళగం పార్టీ బాబు

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224